

సంత్ నిరంకారి
మార్చి 2012
ఆధ్యాత్మిక తెలుగు మాసపత్రిక
ప్రతి వెల రూ.10/-
SANT NIRANKARI
MARCH

# SANT NIRANKARI TELUGU
# సంత్ నిరంకారీ

ఆధ్యాత్మిక తెలుగు మాసపత్రిక
MARCH 2012 (వివిధ 12 భాషలలో ముద్రింపబడుతున్నది)
సంపుటి : 15 సంచిక : 3

EDITOR
**Dr. K. GOPALA KRISHNA**
SUB-EDITOR
**K. BIKSHAPATHY**
PUBLISHER
**SANT NIRANKARI MANDAL**
6-2-970, Khairtabad,
Hyderabad - 500 004
Ph : 23317679

**C.L. GULATI**
MEMBER INCHARGE
MAGAZINE DEPARTMENT
Sant Nirankari Mandal
Delhi - 110009
Phone : 011-47660200/224-225
Fax : 47660300
Web site : http:www.nirankari.org
E-mail : patrika@nirankari.org
snm@nirankari.com
Helpline : 011-47660360

**DTP & PRINTED AT**
**SRI LAKSHMI GRAPHICS**
Chikkadpally, Hyderabad

**Each Copy : Rs. 10/-**

**ANNUAL SUBSCRIPTION**
India / Nepal - Rs. 80/-
THREE YEARS SUBSCRIPTION - RS. 200/-
Asia / Middle East - Rs. 600/-
England : £12 Europe : ε15
America : $20 Canada / Austrila $ 25

**LIFE SUBSCRIPTION**
India / Nepal - Rs. 800/-
Asia / Middle East - Rs. 8000/-
England : £150 Europe : ε200
America : $250
Canada & Australia $ 300

Single Copy Rs. 10/-

## విషయసూచిక

సంపాదకీయం -కె.గోపాలకృష్ణ .....2
శ్రీ గురువచనామృతం -సద్గురు బాబాజీ .....4

**1. వ్యాసాలు**

నామ మహత్యము -'శివ' నిరంకారీ..12
నిదానమే ప్రదానం - డి. బాలసరస్వతి..14
జీవనం - ఆర్. రామసీత..16
మానవుడు మహోన్నతుడు కావాలంటే గురువు అవసరమా? - జి.ఎం.రావు..17
అమ్మా నీవు హృదయంలో నిండియున్నావు -కె. సుశీలరాణి..19
మాతృశ్రీ వచనామృతం - నిరంకారీ రాజమాత..20

**2. గీతములు / సూక్తులు**

రాజమాతాజీగారి పుట్టినరోజు - కె.సుశీల..22
ఆధ్యాత్మిక సూక్తులు - పి. జగన్నాథస్వామి..23

**3. బాలవేదిక**

అన్నింటికంటే ఘనమైన యజ్ఞం - కె.సుశీలారాణి..24

**4. వార్తావిశేషాలు**

బాబాజీ దక్షిణ భారతయాత్ర - భిక్షపతి....26

రచయితల భావాలతో సంపాదకుడు ఏకీభవించడం తప్పనిసరికాదు.

సంపాదకీయం

# సంతు మహాపురుషుల ఆధ్యాత్మిక జీవనశైలి

ఎవరైతే సదా నిరంకార జ్ఞానంలో వుంటూ కార్యం నిర్వహిస్తారో, అతడు సంతు అని పిలువ బడతాడు. సంతుల లక్షణాలు విషయ వికారములకు దూరంగా వుంటూ, సద్కర్మలు చేయుట, పరమాత్మ యందు అచంచల విశ్వాసం, అందరి ఎడల సహృదయత, నిష్కామ భావంతో ఆచరించుట వంటివి. నిస్వార్థ భావంతో విశ్వకళ్యాణ తత్పరుడై వుండటం.

గోస్వామి తులసీదాసు సంతు స్వభావాన్ని గురించి సుందరంగా వర్ణించారు. శ్రీరాముని సాగరం అనుకుంటే సంతులు ధీరుడైన మేఘము (మబ్బులు) వంటివారు. సముద్రజలాన్ని అంతటా సమభావంతో వర్షింపచేసి భూమిని సస్యశ్యామలం చేయించే ఘనత, మేఘానికి చెందుతుంది. శ్రీరాముడు చందనపు వృక్షమైతే సంతులు వాయువు వంటివారు. చందనపు సుగంధాన్ని నలువైపులా వ్యాపింపచేసే పని వాయువుది.

ప్రభుని దర్శింపచేసే ప్రేరణ సంతు మహాత్ములు మాత్రమే ఇవ్వగలరు. ధనవంతుడైనా, నిరుపేదైనా, ఉన్నత కులస్తుడు గానీ, నిమ్న కులస్తుడైనను, విద్వాంసుడు గాని, విద్యాహీనుడుగాని, అందరికీ పరమాత్ముడు భక్తి సులభంగా అందించే దయామయులు సంతులు మాత్రమే. సంతులు లేకుంటే హరి మరియు హరి భక్తిని పొందుట అసంభవం.

సంతు సమాజానికి దూరంగా వుండడు. సమాజం మానవుల సముదాయము, గుంపు కాదు. ఈ సమాజంలో సంబంధాల వల అల్లబడింది. వ్యక్తుల పరస్పర సంబంధాలను వ్యాఖ్యానించడం సమాజ మనబడుతుంది. ఈ విధంగానే బ్రహ్మజ్ఞానం కల్గిన వ్యక్తుల సముదాయమే సంతుసమాజం. వారు సద్గురువు తెలిపిన మార్గంపై చరిస్తూ సామాన్య జీవితం గడుపుతారు. వీరి జీవనశైలి మరియు కార్యములలో సద్గురుని బోధ ప్రస్ఫుటమౌతుంది. ఈ కారణం చేతనే సంతు మహాపురుషుల సమాజం ఆకర్షణీయంగా వుంటుంది. సంతుల వ్యవహారం ప్రతి క్రియ మరియుపరస్పర సంబంధాలు ఒక పన్నిన వల వలె వుంటుంది. సంతుకి సమాజంతో అనుబంధం ఉంటుంది. సఫల జీవనం కొరకు బ్రహ్మజ్ఞానం (ముక్తిబోధ) పొందే ప్రక్రియలో సమాజంతో ప్రగాఢ సంబంధం ఏర్పడుతుంది. సంతు మహాపురుషులుగా అవటానికి సమాజం యొక్క సహకారం వుంటుంది. అందుచేత సమాజాన్ని ఎలా తిరస్కరించుతాము?

వర్తమానంలో సద్గురు బాబా హరదేవ్ సింగ్‌జీ మహరాజ్ గారు ఆధ్యాత్మికంగా మరియు

సామాజికంగా మార్గదర్శనం చేయించే దివ్య పురుషుడు. శుభ భావాలతో ఆధ్యాత్మికతను దీప్తింపచేసే విశ్వవ్యాపక విప్లవం. వీరు ఆధ్యాత్మిక శిక్షణ యొక్క దివ్యప్రకాశంతో పాటు సవ్యసమాజ నిర్మాణం చేపట్టారు సద్గురుదేవుని యొక్క ఇట్టి దివ్యత్వానికి ఎక్కడైననూ 'శోరూం'గాని అడ్వర్‌టైజ్ మెంట్ కేంద్రం గానీ లేవు. ఈ ప్రచారం – ప్రసాదం సంతు మహాపురుషుల జీవించే విధానం మరియు కార్యాల పరిణామం. ఇదంతా సద్గురుని కృపా పరిణామం. పల్లె పల్లెల వాడవాడల నగరాల వరకూ సద్గురు బాబా హరదేవ్‌సింగ్‌జీ మహారాజ్ స్వయంగా వెళ్ళి నిరంకారీ మిషన్ యొక్క బోధనల చిత్తరువు ఏర్పరిచారు. స్థానిక నిరంకారీ సంతు పురుషులు తమ ఆధ్యాత్మిక జీవనశైలితో సమాజాన్ని మేల్కొలిపారు. ఎన్నో తరాల వారి తపస్సు – త్యాగాలతో మూర్తీభవించినది వర్తమాన స్వరూపం.

*డా॥ విజయశర్మగారి సౌజన్యంతో...*

**– కె. గోపాలకృష్ణ**


# విజ్ఞప్తి

సంత్ నిరంకారీ ఆధ్యాత్మిక తెలుగు మాస పత్రిక

**వార్షిక చందా రూ.80/-    శాశ్వత చందా రూ.800/-**

**ఎమ్.ఓ. పంపవలసిన చిరునామా.:**

**ఎడిటర్, సంత్‌నిరంకారీ (తెలుగు) సంత్‌నిరంకారీ సత్సంగ్ భవన్,**
**6-2-970, ఖైరతాబాద్, హైదరాబాద్ -500 004.**

**డి.డి. పంపవలసిన చిరునామా:**

**సంత్ నిరంకారీ మండల్**
**హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్ - 500 004.**

***రెన్యువల్ :*** *ప్రతి సంవత్సరం వార్షిక చందా రెన్యూవల్ జనవరి నుంచి డిసెంబర్ వరకు చెల్లించాలి. మనియార్డర్ ఫారం మీద సరైన ఇంటి చిరునామా,* ***టెలిఫోన్ నెంబర్*** *పోస్టల్ కోడ్ తెలియపరిచి పత్రిక నిరాటంకంగా మీకు చేరుటకు సహకరించగలరు.*

***ఏదైనా కారణం చేత పత్రిక అందని యెడల పత్రిక కార్యాలయం టెలిఫోన్ నెం.: 040 23317679 కు సంప్రదించగలరు.***

***రచయితలకు సూచన :***

*మీ రచనలు కాగితానికి ఒకవైపే స్పష్టంగా మార్జిన్ వదిలి అర్థం అయ్యేలాగా గుండ్రని అక్షరాలతో రాసి పంపగలరు.*

*వ్యాసాలు, గీతాలు నిరంకారీ మిషను సిద్ధాంతాలు, సద్గురు ఉపదేశ ఆదేశాలు సమయపు సద్గురుని ద్వారానే బ్రహ్మజ్ఞాన ప్రాప్తి, మానవత్వము, ప్రేమ, విశ్వమానవ సోదరత్వం మొదలగు అంశాలు కలిగియుండాలి.*

# శ్రీ గురువచనామృతం

– సద్గురు నిరంకారీ బాబాజీ

**(64వ సంత్ సమాగం సందర్భంగా ఢిల్లీలో 13 నవంబర్, 2011 ఆదివారం అసంఖ్యాక భక్తులనుద్దేశించి సద్గురు బాబా హరదేవ్ సింగ్‌జీ మహారాజ్‌గారు చేసిన మహోప న్యాసం)**



సాధు సజ్జనులారా! ప్రేమతో అనండి ధన్ నిరంకార్ జీ.

సజ్జనులారా! ఈ 64వ సమాగం సందర్భంగా రెండవ రోజైన నేడు నిన్నటి లాగానే చాలా అందమైనవాతవరణం అలముకొని ఉంది. మంచి మంచి భావాలు వినే అవకాశం లభిస్తుంది. గేయాలు, కవితలు, వ్యాఖ్యానాలు ఇలా వివిధ రూపాలలో వివిధ భాషలలో లభ్యమవు తున్నాయి. కేవలం హిందీ పంజాబి భాషలలోనే కాకుండ సింధీ, రాజస్థానీ, బేంగాలీ మరియు భోజ్‌పూరీ ఇలా అనేక భాషలతో మంచి మంచి భావాలు వినిపించారు. నిన్నటి రోజు కూడా మీరంతా చాలా భాషలలో ఇలాంటి మంచి భావాలను శ్రవణం చేశారు. ఎవరు యే ప్రాంతం నుండి వచ్చారో వారు ఆ ప్రాంతపు భాషలోనే వారి భావాన్ని వినిపించారు. సత్యం ప్రస్తావన, భక్తిమయ జీవన ప్రస్తావన వీటితో పాటు నేటి పరిస్థితులను కూడా వారు వారు ప్రస్తావించారు. వీటికి పరిష్కారమును కూడా వారంతా సూచించారు. యుగయుగాల నుండి సాధు మహాత్ములు బోధించిన విషయాలను వీరంతా ఇక్కడ ప్రస్తావించటం మనందరం శ్రవనం చేశాము.

సాధు మహాత్ముల సందేశాలు సర్వజనీయం అయి వుంటాయి. వాటి ప్రభావం సర్వకాలంలో వుంటుంది. ఈ నిరాకార పరమాత్ముడు కూడా సర్వకాల సర్వావస్తకుడు కదా! పరమాత్ముని మహత్తు కేవలం ఒక యుగానికి, ఒక ప్రాంతానికి పరిమితమై ఉండదు. ఈ పరమశక్తి యొక్క మహత్త్వం ఎల్లప్పుడూ ఉన్నది. ఉంటుంది. ఈ పరమశక్తితో సంబంధం ఏర్పరచుకోవడం కూడా విశేషమే. దీనితో సంబంధం ఏర్పడటం వల్లనే మానవ జీవితం విశేషం, మహత్తు ఉంటుంది. లేని యెడల ఇది నిష్ఫలితమే. కదిలే శవాల లాగా భోగం, భోజనం, నడక, పడక ఇలా నానా క్రియలు చేస్తుంది. లోభం, స్వార్థం లాంటి ఈర్ష్యా నిందలలో పడిపోయి ఇతరులపై బడి హింసించడం జరుగుతుంది. అతి తెలివి చూపడం, మోసం చేయడం ఇలా రక రకాలుగా మానవ ప్రవృత్తిని భంగపరుస్తూ ఇష్టా రాజ్యంగా అహంకారమును ప్రదర్శిస్తూ సంకీర్ణ భావాలతో ఇతరులను హింసిస్తూ, తను ఆనంద పడుతుంటాడు. మానవ జన్మసార్థకత, విలువ ఈ పరమ సత్యమును, ఈశ్వరుణ్ణి, పరబ్రహ్మను, పరమాత్మను, తన జీవితంలో భాగం చేసి, దీనినే జీవితం యొక్క ఆధారం చేసి, మనసు యొక్క సంపూర్ణ సంబంధమును దీనితో ఏర్పరచిన నాడే ఈ జన్మకు విలువ ఏర్పడుతుంది. దీనిని జీవితంలో భాగం చేసి సంబంధమును ఏర్పరచినపుడే బ్రతుకుకు విలువఏర్పడుతుంది. సత్యమునకు విలువ నీయని వారి బ్రతుకుకు విలువ ఎక్కడుంటుంది? సత్యమునకు విలువ ఇచ్చినప్పుడే బ్రతుకుకు విలువ వస్తుంది. దీని విలువను మానవుడు ముందుగా తెలుసుకోవాలి. అప్పుడే తన జీవితమునకు ఎంత విలువ ఉందో తనను తెలుస్తుంది. కనుకనే మహాత్ములు, సాధులు, గురువులు, అవతార పురుషులకు యుగయుగాల నుండి విలువ ఉంటూ వస్తుంది. వారికి ఈ లోకం విలువను ఇస్తూనే వస్తుంది. పరమాత్మను నమ్మనివారు నాస్తికులు వీరిని ప్రక్కన పెట్టి ఎవరైతే ధర్మమును నమ్ముతారో, గురువులను, అవతార పురుషులను నమ్మేవారున్నారో, వీరి బోధనలను ఎవరు నమ్మి ఆచరించి జీవిస్తారో, విలువనిస్తారో అటువంటి వారు మాత్రమే వారి వారి జీవితాలను ముందుకు నడిపించ గల్గుతారు. ఈవిధంగా సాధుమహాత్ములు, ఋషులు పొందినటువంటి స్థానమునే వారు అందుకుంటారు. గమ్యమును పొందుతారు. సంతులు, మహాత్ముల జీవితాలు కూడా ఇదే రీతిగా తరించాయని చెప్పడమే ఉద్దేశ్యం. భగవంతుని వలె వారి జీవితాలు కూడా పూజింపబడినవి. సత్కరింపబడినవి. ఈ పూజలు, అర్చనలు కూడా గురువులు, ఋషులు నేర్పినవే. కాని కేవలం నామం వరకే పరిమితం కారాదని చెప్పారు. ఈ భగవత్ప్రాప్తి పొందినప్పుడే మన అజ్ఞానం, మన ఈ అంధకారం దూరం కాగల్గుతుంది. మనం తేజస్సులో, ప్రకాశంలో స్థిరమవ్వగలుగుతాము. కేవలం సత్యం యొక్క చర్చగాని, వర్ణనగాని మాత్రమే సరిపోదు. ఇంతకు ముందు చెప్పినట్లు –

**"పడే సుసే కిహా హోయి. జఉ సహజ్ న మిలిఓ సోయి"**

కేవలం చదవటం, వినటం వలననే ఏమి కూడా జరగను. ఫలితం తేలదు. పరమాత్ముని ప్రాప్తి చాలా ముఖ్యం. మానవజీవితంలో కూడా సహజత్వం కేవలం పరమాత్మ ప్రాప్తి వల్లనే వస్తుంది. పరమాత్మ అచలుడు. చలించువాడు కాదు. పరమాత్మ

స్థిరుడు. అస్థిరుడు కాదు. పరమాత్మ కాలాతీతుడు. జనన మరణములు లేనివాడు. కావున ఇతడు సహజుడు. ఇటువంటి సహజ పరమాత్మునితో మనం సంబంధం ఏర్పరచుకున్నట్లైతే మన జీవితంలో కూడా సహజత్వం సహజంగా వస్తుంది. లేని యెడల మనిషి పరిమితమై తనవరకే కుంచించుకుని జీవనాన్ని గడుపుతాడు. తత్వమును గ్రహించనివారి, తెలియనివారి జీవితాలలో మనం అస్థిరత్వమును గమనిస్తూనే ఉన్నాం. అలాంటివారి జీవితాలు ఎలా మారిపోతున్నాయో మనకు తెలుసు. కాబట్టి సాధు మహాత్ములు, ఋషులు ఈ సందేశాలను గతంలో ఇచ్చారు. ఇప్పుడు కూడా ఇస్తూనే ఉన్నారు. ఈ పరమాత్మతో సంబంధం కుదుర్చుకోమని చెబుతూనే ఉన్నారు. ఇందుకోసం సాధు పురుషుల సాంగత్యం చాలా ముఖ్యం. ఇదే ఒక అద్భుత సాధనం. సాధు జన సాంగత్యం లభించనంత వరకు మనిషి జీవితంలోని నిరాశా నిస్ప్రుహత్వం దూరం కాదు. ఈ ఈశ్వరునితో మనకు సంబంధం ఏర్పడినప్పుడే పూర్ణత్వం కలుగుతుంది. దీనికి సాధనం బ్రహ్మజ్ఞానులు మాత్రమే. ఈ విషయమును మహా పురుషులు గతంలో కూడా చెప్పి యున్నారు. ఇలా–

**"జిదర్ దేక్‌తాహు ఉదర్ తూహి తూ,**
**కి హర్ శై.మె జలవా హూ బ హు హై"**

ఇలాంటి గమ్యమును పొంది, తెలిసి యున్నటువంటి వారిని వెదకవలసిన అవసరం ప్రధమంగా ఉంటుంది. ఎవరికి సత్యబోధ ఉన్నదో, ఎవరు ఈ సత్యంతో ముందే సంబంధమును ఏర్పరచుకుని జీవిస్తున్నారో, దీని ఆధారంగా ఎవరు జీవితమును జీవిస్తున్నారో, అలాంటి వారిని వెదికి కలుసుకోవలసిన అవసరం చాలా ఉన్నది. ఇలాంటి దుర్లభమైన వారిని వెదికి అనుసరించవలసి ఉంది. అప్పుడే ఈ మార్గం సులభం అవుతుంది. లేదా పరమాత్మను వెదుకుతూ వెళ్ళవలసి వస్తుంది. పరమాత్మను వెదకడం కంటే ఒక బ్రహ్మజ్ఞానిని వెదకడమే ఉత్తమమైన పని అవుతుంది. అనుభవజ్ఞులు కూడా ఇదే విషయాన్ని సూచించారు.

మహానుభావులు మనలను కేవలం పరమాత్మతో మాత్రమే కలుపరు. వీరు మనలకు జీవిత విధానమును కూడా నేర్పిస్తారు. మనకు సత్యమును దర్శించు దృష్టిని కూడా ప్రసాదిస్తారు. దీనినే బ్రహ్మజ్ఞానం అని కూడా అంటారు. ఈ విషయాన్నే నిన్న కూడా చర్చించడం జరిగింది. కృష్ణుడు అర్జునునికి ఈ దృష్టినే రణరంగంలో ప్రసాదించాడు. ఈవిధంగా మహాత్ములు బ్రహ్మజ్ఞానమును ప్రసాదిస్తారు. ఈ జ్ఞానదృష్టితోనే మనం ఈ సత్యమును దర్శించగల్గుతాము.

**"ఉట్ పరీదా సుతయా దునియా భాలన్ జా,**
**మత్ కోయి ధీవే బక్షయా తూ వి బక్షయా జా"**

ఈ పరమాత్మ యొక్క అందాన్ని మాత్రమే చూడగలిగే దృష్టి మాత్రమే కాదు బ్రహ్మజ్ఞాన దృష్టిచే మనం చూచే భావనే మారిపోతుంది. దీనిని ఏవిధంగా చూడాలో అలాంటి దృష్టి మహాత్ములు మనకు మారుస్తారా? కాదు. చూపు రూపాంతరం అంటే చూచే భావన రూపాంతరమును ఇస్తారు. ఇటువంటి భావ వ్యత్యాసం భూమ్యాకాశమంతా ఉంటుంది. ఈ దృష్టికి ముందు నేనొక్కడినే అనే భావం ఉండేది. తనకు తెలిసి కొద్దిమంది స్నేహితులు ఉండేవారు. తన జాతి, తన మతం వారు కొంతమంది వుండేవారు. ఇది నిన్నటి స్థితి. కాని ఈ జ్ఞానదృష్టి లభించిన తరువాత మహాత్ములు తన దృష్టినే

మార్చేశారు. హద్దులు చెరిపేశారు. అందరినీ నావారిగా చేసేశారు. అంతా నాదిగా మార్చేశారు.

**"నాకో బైరి నహీ బిగానా,**
**సగల్ సంగి హం కఉ బిన్ ఆఈ"**

ఇలాంటి స్థితిని కలిగించారు. దీనినే నిజమైన జ్ఞానం అంటారు. ఇదియే సత్యమైన తెలివి. నిజమైన వివేకం. దీనికే విలువ ఉంది. ఇది సత్పురుషుల సాంగత్యంలో లభిస్తుంది ఇలాంటి సుమతి సాధువు వద్ద మాత్రమే లభిస్తుంది. దుర్జనుల వద్ద, మనోభిప్రాయముల వద్ద, అజ్ఞానుల వద్ద లభించదు. వీరివద్ద లభించడం వారిని ముంచుతుంది. మనలను కూడా నిండుగా ముంచి బ్రతుకును నాశనం చేస్తుంది.

**"పాపి కరమ్ కమానదే కరదే హాప హాయి,**
**నానిక్ జిఉ మథని మాథానియా తిఉ మథే భ్రమరాయి"**

ఇలాంటి వారి సాంగత్యం ఇది తప్ప ఇంకేమి ప్రయోజనకరమైనదేది కూడా మనకు ఇవ్వదు. మహాపురుషుల, సాధువుల సాంగత్యం మన జీవితాలలో వెలుగును నింపుతుంది. ఇటువంటి మహాత్ములను మనం నేడు చాలా చిన్నచూపు చూస్తున్నాము. నేడైతే మరీ చాలా మార్పు వస్తుంది. మహానుభావులను చాలా తక్కువ చేసి చూడటం అలవాటైపోతుంది. ఒకరిలో చాలా మంచి గుణాలుండి ఒక చెడు గుణం మనకు కనబడినప్పుడు మనం అతనిలో ఉన్నటువంటి మంచి గుణముల నన్నింటిని పూర్తిగా మరిచిపోయి అప్పుడు ఏదో కారణంగా బహిర్గతమైన ఒక్క దురలవాటను మాత్రమే పైకి తీసి అందరికి చూపి అతనిని చాలా తక్కువ చేసి చూపుతుంటాము. కాని మహాత్ముల నుండి పొందిన సుమతి కారణంగా మనం అవగుణములను దాచి గుణములనే చూచే గుణం లభించింది. ఇలాంటి సుమతిని యుగయుగాంత రముల నుండి సాధు మహాపురుషులు మాత్రమే మానవునికి ప్రధానం చేస్తూ వస్తున్నారు. అందుకే–

**"కబీర్ సంగతి కరియే సాధుకి అంతి కర్తె నిర్ బాహు**
**సాకత్ సంగి న కీజియే జాతే హోయి బినాహు**

అని అన్నారు.

సాధు మహాత్ముల సాంగత్యం చేయటం మూలాన్నే ఇనుము కూడ కాంచనం కాగల్గుతుంది. ఒక సాధారణ వృక్షంలో చందనం యొక్క పరిమళం రాగల్గుతుంది.

**"కబీర్ చందన్ కా బీర్ వా బలా బేడియో ఢాక్ పలాస్**
**ఓయిబీ చందన్ హోయి రహే ఒసే జు చందన్ పాసీ"**

అని కూడా అన్నారు. చందనం యొక్క ప్రక్కన ఉన్నటువంటి సాధారణ మొక్కలో కూడా చందనం వాసన వస్తుంది. ఈవిధంగా సాధు మహాత్ముల సాంగత్యం ఉపయోగకరంగా, లాభదాయకంగా ప్రయోజనకరంగా ఉంటుంది.–

**"కబీర్ సాధుకి సంగతి రహ ఉ జఉ కి మూసీ క ఉ**
**హోవాహారు పో హోయి హై సాకత్ సంగీ న జాఉ"**

దుర్జనుల సాంగత్యం వల్ల ఎలాంటి ప్రభావం ఉంటుందో మనకు చరిత్ర సాక్షంగా ఉంది. ఇలాంటి సాంగత్యం వల్ల బుద్ధి పూర్తిగా మారి భ్రష్టుపట్టిపోతుంది. మనింటి దీపాలైన మన పిల్లలను చూడండి, దుర్జనుల స్నేహం వల్ల వారి బుద్ధి, ఆలోచనలు మారిపోతున్నాయి. దుష్కర్మలు చేయటం మనం సమాజంలో చూస్తున్నాము. కుటుంబ సభ్యుల దుఃఖానికి కారణం అవుతుంది. దీనికి కారణం ఏమిటి? నిన్నటి వరకు చాలా బాగా తిరిగేవాడు.

ఇపుడు వాని ప్రవర్తన ఇంతగా మారిపోవటానికి కారణమేమిటి? దుర్జనుని స్నేహం దొరికింది. ఇలా మార్చివేసింది. కావున సాధువుల సాంగత్యం చేయాలి. దుర్జనుని సాన్నిహిత్యం మన జీవితపు ప్రతి దశపై పడుతుంది. క్షీణింపచేస్తుంది. మన మాటల్లో చెడు ప్రవేశిస్తుంది. బూతులు మాట్లాడటం అలవాటైపోతుంది. మనం చాలా మందిని చూస్తుంటాం. నాలుకకు హద్దే ఉండదు. అదుపే ఉండదు. వయసు కనబడదు. అలాంటి పెద్దలను కూడా తిట్టటం జరుగుతుంది. ఇలాంటి కుసంస్కారం అలవడుతుంది.

సాధువుల సాంగత్యం మనకు మంచిని అందిస్తుంది. మంచి రూపం జీవితానికి లభిస్తుంది. అంతకు ముందు మనం ఎంత మూర్ఖులమైనా సరే సాధుల సాంగత్య ప్రభావం చేత మంచివారిగా మార్పు చెందుతాము. ఎంత అజ్ఞాన అంధకారంలో మునిగి ఉన్నాసరే మహాపురుషుల సాంగత్యం మంచిని నింపుతుంది. ఇందుకు చరిత్రలో ఎన్నో దృష్టాంతాలు లభిస్తాయి. సజ్జన్ ఠగ్ అనేవాడు సాధు పనులు చేసేవాడా? కాదు. పేరు మాత్రమే సజ్జనుడు. కర్మలు దుష్టులవి అయి వుండేవి. ఇతరులను దోచుకోవడం. హింసించటం. ఇలాంటి ప్రవృత్తి గలవాడుగా జీవించేవాడు. సాధువుల సాంగత్యం వలన మార్పు చెంది, బ్రహ్మజ్ఞానం పొంది, జీవితంలో ఉజ్జ్వలం కలిగింది. బుద్ధిలో మార్పు చెందింది. మహాత్ముడైనాడు.

దుస్సంగం ద్వారా కూడా మార్పు వస్తుంది. ఈ సాంగత్యం వలన ఇంట్లోని వారంతా దుఃఖపడే విధంగా మార్పు వచ్చింది. అందరికి నష్టం కలిగించే విధంగా చెడులో మార్పు వచ్చింది. కాని మహాత్ములు మహాపురుషులు మనలను ఇంకా ముందుకు నడిపించి మంచి మార్గంపై నిలబెడుతున్నారు. మన ఆలోచనలను సత్యంతో నింపివేస్తున్నారు. తద్వారా అన్ని వేళల్లో మనకు సత్యమే గుర్తొచ్చే విధంగా మారుస్తున్నారు. ఈ సత్యమును సదా మన కళ్ళకు దూరం కాకుండా చూస్తారు. మన ఆలోచనలు మంచిగానే ఆలోచించే విధంగా మంచిపైననే ఏకాగ్రతం చేస్తారు. సాధు మహాత్ముల యొక్క బ్రహ్మజ్ఞానం యొక్క ఆలోచనలు, ధ్యానం ఎప్పటికీ సత్యం, ప్రేమ, హితముల తోనే కూడుకొని ఉంటాయి. కాని దుర్జనుల యొక్క ఆలోచనలు ఎల్లప్పుడు ఇతరులను దోచుకోవడం చంపడం, ఇతరులపై ఈర్ష్యా, ద్వేషం కలిగి ఉండటం. లోభం-ప్రలోభం ఇత్యాది వాటితోనే ఉంటాయి.

**"మచిలీ జల్కారాణి హై, జీవన్ ఉస్కా పాని హై
హిత్‌లగావో డర్ జాయేగి, బాహర్ నికాలో మర్‌జాయేగి"**

ఒక రోజు ఒక బాలుడు తన తండ్రితో "నాకు గుర్తురావడం లేదు యే చేప నీటికి రాణియో? నాకు తెలుపండి" అని అడిగాడు. తండ్రి మందు గ్లాసులో పోసుకుని త్రాగుతూ ఉన్నాడు. వెంటనే "చేపయే నీటికి రాణీ – భోజనంతో దాని పని కానీ" అని సమాధానం ఇచ్చాడు. ఇలా ఎవరి ఆలోచనలు ఎలా వుంటే వారదే మాట్లాడతారు. అదే చేస్తారు. ఇదేవిధంగా అంధకారంలో జీవనం గడిపేవారు అజ్ఞానంతో ఆలోచిస్తారు. కాబట్టి తమకు తాము గొప్పవారుగానే భావిస్తారు. అటువంటి వారికి సాధువు లభించి పరమాత్మనే గొప్పవాడు. మంచి పనులకే విలువ ఉంటుంది. నువ్వు కూడా మంచి

పనులకే ప్రాధాన్యతనివ్వు. ఇతరులను గౌరవించు. పరులను అవమానపరచకు అని బోధిస్తారు. ఈ నిరాకార పరమాత్మ యొక్క జ్ఞాపకమును పదే పదే చేయిస్తారు. ఈవిధంగా మహాత్ములు మనకు చెబుతుంటే మనమేమో దీనికి మన అహమును జత కలిపి అహంకరిస్తాం. ఇలా వారికి ఇది అలవాటై పోతుంది. ఈ సందర్భంలో నాకొక దృష్టాంతం గుర్తుకొస్తుంది. ఒక చిన్న పాప తన తాతగారి ఒడిలో కూర్చుని ఉంది. “తాతగారూ! మీ ముఖంపై మడతలు, లొట్టల బుగ్గలున్నాయి. మిమ్ములను ఎవరు తయారు చేశారు? (Grand Pa who make you?) “నన్ను దేవుడు చాలా కాలం క్రితం తయారుచేశాడు.” (God made me long time back.) అప్పుడు ఆ పాప తన బుగ్గలను నిమురుకుంటూ “నన్నెవరు తయారు చేశారు?” (Who made me?) అని అడిగింది. “నిన్ను కూడా దేవుడే చేశాడు. (You are made by God) అని తాత సమాధానం చేప్పాడు. అప్పుడు పాప “భగవంతుడు తన పనిలో అభివృద్ధి పొందాడు” (God progressed, his creation has improved) నిన్నేమో ఎగుడు దిగుడు బుగ్గలతో, మడతలతో చేశాడు, నా చర్మమేమో చాలా సున్నితంగా చేశాడు. దేవుడికి తన పనిలో నైపుణ్యం వచ్చింది” అని అన్నది.

ఈవిధంగా మానవుడు ప్రతి దానిని తనవైపుకు చూసుకుని తనే గొప్పవాడిగా తనదే మంచిదిగా భావిస్తాడు. కాని మహాపురుషులు మానవున్ని మంచివైపుకు, సత్యంవైపుకు, వినమ్రత వైపుకు, విశాలత్వం దిశగా ప్రేమ దిశగా మరల్చుతూ వీటికే విలువ నివ్వమని బోధిస్తున్నారు. సూచిస్తున్నారు. వీటివలన నీ అస్థిత్వము స్థిరమవుతుంది. అడుగడుగునా నీకు ఈ పరమాత్మ గుర్తుంటాడు. మనసు చెప్పింది వినవు. అత్యున్నతమైన ఈ సత్యమార్గంపై ముమ్ముందుకు కదులుతావు. లేని యెడల అడుగడుగునా ప్రలోభాలే ఉన్నాయి. మనసును ఆకర్షించేవి అనేకం ఈ లోకంలో ఉన్నాయి. రంగురంగుల ఈ లోకంలో వీటికి తక్కువేం లేదు. మనసు మాటిమాటికి అటువైపే వెళ్ళే అవకాశాలు చాలా ఉన్నాయి. సాధువులు, మహాత్ములు మన ఇహపరలోకాలు సార్థకమయ్యే మార్గాన్ని మనకు అందిస్తారు. మనకు, ఇతరులకు చెడును కలిగించు మార్గం నుండి మనలను తప్పిస్తారు. మహాత్ముల మార్గమును అభిలషించు వారు ఈ లోకానికి భారం కారు. ఈ భూమికి శాపం కారు. ఈ ధరణికి వారు వరం అవుతారు. ఇలాంటి వారిని మోస్తూ ఈ భువి “వీరిని మోయటం నాకు పులకాంకితం” అని అంటుంది. ఈ లోకంలో యే యుగంలో మహాత్ములు అవతరించినావారి అమూల్యమైన బోధనలకు విలువనిచ్చి అనుసరించాలి. వారి కథలు వినటం వరకు మాత్రమే పరిమితం కారాదు. చరిత్రను చూచినట్లయితే ఎందరో మహాత్ములు అవతరించారు. యేయే యుగంలో ఎవరెవరు పుట్టారు? ఏమేమి జరిగింది. ఎంత మార్పు సంభవించింది? వీటి రూపాలు యెక్కడెక్కడ ఏఏవిధంగా మార్పు చెందాయి? ఇవన్నీ విషయాలు ఎవరికి సంపూర్ణంగా తెలుసు? ఎవరికి తెలియదు. ఎక్కడో చదివిన ఒక వాక్యం గుర్తుంది. After listening to different persons, I have started wondering about history. (విభిన్న వ్యక్తుల

అభిప్రాయాలు విన్నాక నాకు చరిత్రపై సందేహం కలిగింది). ఒకే దుర్ఘటనకు (accident) రెండు eye witnesses (ప్రత్యక్ష సాక్షులు). చూపుతున్నారు. ఈ రెండు విభిన్నంగా ఉన్నాయి. సమన్వయమే లేదు. ఒకే ఘటన రెండు eye witnesses (సాక్షులు)లుగా చెబుతున్నారు. కాని కథనాలు వేర్వేరుగా ఉన్నాయి. ఇక్కడే మన కథనాలు వేరువేరుగా ఉంటే ఇక చరిత్ర సంగతి చెప్పనక్కరలేదు. యే పరిస్థితుల్లో జరిగిందో, ఎలా జరిగిందో, ఎప్పుడు జరిగిందో, ఎక్కడ జరిగిందో కాని యుగాలు గడిచాయి. కాలం ముందుకు నడిచింది. చాలా మార్పులు జరిగాయి. ఎంతో మార్పు వచ్చింది. ఇలాంటి విషయాలు వదిలేసి కేవలం శిక్షణ వరకు పరిమితమై మనం ఉంటే భేదాభిప్రాయాలు రాక మానవు. తగువులు కాక మానవు. ఇలాంటి విషయాలలో మానవులు గొడవలు పడి చస్తున్నారని చరిత్ర మనకు చెబుతుంది. మూల విషయాలను వదిలేసి సాధారణ స్థిరమును విడిచి, వాస్తవాన్ని మరిచి నిజవిషయాలకు విలువనీయుము. ప్రేమ, కరుణ, గుణములతో ఈ సత్యంతో సంబంధం పెట్టుకుని ఆత్మోద్ధరణ గావించుకోవాలి. మహమ్మద్ ప్రవక్త, యేసు, రాముడు, శ్రీకృష్ణుడు, శ్రీగురునానక్‌దేవ్, కబీరు, రవిదాసు, మీరాబాయి, ఇలా ఇంకా అనేకులు మహాత్ములు, సాధులు ఈ విషయాన్నే బోధించారు. మనం దీనిని అసత్యం చేయలేము. సంస్కృతి పేరుతో, చరిత్ర పేరుతో, కర్మకాండల పేరుతో, మనం ఇంకా గొడవలు సృష్టించుకొని నేటికీ ఎంతో నష్టపోతున్నాం. ఇంకా నష్టమును అనుభవిస్తున్నాం.

సజ్జనులారా! మనం మన జీవితాలకు ఒక నిర్దిష్ట దిశను ఇవ్వాలి. ఈ దిశ వలన మనకు మాత్రమే కాదు ఇతరులకు కూడా మేలు చేకూరాలి. పరులకు ఉపకారం, సహకారం చేయాలి. ఇతరులకు కూడా శుభమును ప్రధానం చేయాలి. ఇలాంటి చక్కని వాతావరణం కావాలి. ఇదే ప్రార్థన. ఇదే మనవి. దీనిలోనే నిజమైన సుఖము దాగి ఉన్నది. ఇలా కాకుండా ప్రతివారు తమ స్వార్థమును చూసుకుంటుంటే నలుదిశల అశాంతి అహంకారాలు మాత్రమే కనబడతాయి. ఒక కవి ఇలా అన్నాడు –

**"రాహత్ కి ఏక్ సాంగ్ బి దుశ్వార్ బహుత్ హై**
**ఇస్ దౌర్కె హర్ శక్స్ దిలా జార్ బహుత్ హై"**

ప్రతివారు ఎలాంటి వాతావరణంలో జీవిస్తున్నారో మనం చూస్తున్నాము. తను స్వయంగా అశాంతితో ఉంటూ, ఇతరులను కూడా శాంతిగా బ్రతకనీయడం లేదు. కాని భక్తులు అలా కాదు. వీరు ఎల్లప్పుడు అందరి హితమును మాత్రమే కోరుతూ వచ్చారు. గురువులు, అవతార పురుషులు, సాధువులు ఎప్పుడూ ఎవరిని చెడగొట్టలేదు. ఎవరూ కీడు చేయలేరు. పైగా వారు ఎప్పుడు కూడా మేలే చేశారు. కాని అంధకారంలో జీవితాన్ని కొనసాగించిన వారు మాత్రం మంచి చేసేవారిని కూడా హింసించారు. వారిపట్ల ఎలా ప్రవర్తించారో మనకు చరిత్ర చెబుతుంది. ఉపకారం చేసినవారు, ఉద్ధరించినవారు, మునిగిపోవువారిని ఒడ్డుకు చేర్చినవారు, మానవత్వమును ఇలాంటి హిత పురుషులతో మూర్ఖులు ఎలా వ్యవహరించారో, ఎన్నెన్ని హింసలు పెట్టారో, గురువులను, అవతార పురుషులను ఎన్ని బాధలకు గురిచేశారో మనకు తెలుసు. మంచి చేసినవారు, సత్యమార్గమును చూపినవారు, భగవంతున్ని ఆధారంచేసికొని

బ్రతికినవారు, ఎవరిని పరులుగా భావించనివారు, ఇలాంటి పుణ్యపురుషులపైన హింసలు, బాధలు, యుగయుగాల నుండి ఇదే తంతు. ఇలాంటి వ్యవహారాలపై అత్యాచారాలపై ఒక కవి ఇలా అన్నాడు.

**"శహర్కె ఉస్కోభీ రహనే కే లియె ఘర్ నమలా**
**జిస్కె హాథోం నె కయి మహల్ బసాయే హోంగె"**

ఎన్నో హిత పట్టణాలు నిర్మించిన వారికి పట్టణంలో కూడా స్థిరపడనీయలేదు. ఎంతో మందికి మేలు చేసినవాడైనప్పటికీ అతనిపైన కూడా హింసను కొనసాగించిందీ సమాజం. హజరత్ మహమ్మద్ సాహెబ్‌ను కూడా మక్కా నుండి మదీనాకు పంపివేసిందీ సమాజం. ఇలా అనేక విధాలుగా గురువులను, దుర్జనులు హింసించారు. కొందరికి విషమును ప్రయోగించారు. ఆకలితో, దప్పికతో చంపే ప్రయత్నం కొనసాగింది. నిందించింది. సమాజం ఈ విధంగా మహాత్ములతో వ్యవహరించింది. ఇదీ ఈ సమాజం యొక్క రీతి. వీటినన్నింటినీ భరిస్తూ సాధుపురుషులు సమాజం హితం కోరుకుంటారు. నేటి రోజు మహాత్ములైన మీరంతా కూడా ఈ సమాజం యొక్క హితమును కోరుకుంటున్నారు. మేలు చేయటానికి తత్పరులై సంసిద్ధంగా ఉన్నారు. ఈవిధంగా పరోపకారమునకు వివిధ ప్రాంతాలకు వెలుతూ ఉంటారు. ఇందులో భాగంగానే ప్రస్తుతం ఈ సమాగం రూపంలో ఇక్కడ ఉపస్థితులై ఉన్నారు.

ఈ స్వరూపం దాదాపు ఒక సంవత్సరం క్రితం కూడా ఇలాగే ఉండెను. క్రిందటి సమాగం నుండి ఈ సమాగం వరకు ఒక సంవత్సరం కాలంలో దాసునికి (నాకు) అనేక ప్రాంతాలు సందర్శించే అవకాశం లభించింది. డిసెంబర్ నెలలో పంజాబ్, జమ్మూ కాశ్మీర్‌లను సందర్శించాము. ఇంకా రాజస్థాన్, మహారాష్ట్ర, గోవా, కర్నాటక, తమిళనాడు, కేరళ, ఒడిశా, బెంగాల్, ఉత్తరప్రదేశ్, ఛత్తీస్‌ఘడ్, మధ్య ప్రదేశ్, ఝార్ఖండ్, బీహార్‌లకు కూడా వెళ్ళడం జరిగింది. ప్రక్క దేశమైన నేపాల్, పంజాబ్ హరియాన, ఒడిశా, అస్సాం, మేఘాలయా, సిక్కింలను కూడా సందర్శించే అవకాశం లభించింది. ఇలా అనేక ప్రాంతాలకు వెళ్ళి అందరినీ దర్శించి, ఈ సత్య సందేశమును అందించే అవకాశం దక్కింది. నేడిక్కడ మీరంతా ఇలా సమావేశం కావడం వలన ఈ విశాల రూపంలో మీ అందరినీ కూడా దర్శించుకునే అదృష్టం దొరికింది. ఆనందం కలుగుతుంది. దూర ప్రాంతాలనుండి మీరంతా ఇలా ఇక్కడికి చేరటం కూడా మీ యొక్క ఉపకారమే. మీ యొక్క భక్తియే. మీ యొక్క శ్రద్ధాసక్తతయే. కావుననే మీరంతా ఇక్కడికి రాగల్గుతున్నారు. ఈ సత్యమును బహిర్గతం చేయుచున్నారు. ఆ మాటకొస్తే సత్యం అనునది బహిర్గతమే. బహిరంగమే. సమాజంలో దీన్ని బహిర్గతపరచడానికి మీరిక్కడికి చేరియున్నారు. భక్తులు ఇదే కార్యం ఆది నుండి చేయుచున్నాడు. ఇకముందు కూడా ఇదే కర్మను చేస్తూ పోవాలి. ఇదే నేటి ఆకాంక్ష. ప్రార్థన. ఇంతకన్నా ఎక్కువ పలుకను. ఇంతటితో మీతో సెలవు.

సాధువుల్లారా! ధన్ నిరంకార్.

*ప్రసారం : నాగ్‌పాల్ నాసా*

*అనువాదం : బిక్షపతి*

వ్యాసాలు

# నామ మహత్త్యము

– 'శివ' నిరంకారీ నిజామాబాద్

సాధు మహాపురుషులారా! రాముని కన్నా రామనామం గొప్పదంటారు. చరిత్రలో చూచిన నామ మహత్త్యం తో తరించిన భక్తులు లెక్కకు మిక్కిలిగా కనిపిస్తారు. అసలు నామమంటే ఏమిటి? దాని శక్తి ఏమిటి? ఎలా జపిస్తే అది మనలను గమ్యానికి చేరుస్తుంది. ఇది మనకు తెలియాలి. భగవంతునికి అనంతకోటి నామాలు అంటారు. ఏ నామంతో పిలిచినా పలుకుతాడంటారు. నామాన్ని ఎలా జపించాలి? ఎలా జపిస్తే దాని ద్వారా స్వర్గ లాభాన్ని పొందగలము ఇది చరిత్ర తెలిసిన ప్రతివారికి తెలుస్తుంది. నామాన్ని సద్గురు ద్వారానే పొందాలి. అలా పొందిన నామమే శక్తివంతమైనది. గురు ముఖార విందం నుండి పొందిన నామం ఏదైనా అది సత్యమైనది.

యుగయుగాలుగా ఎందరో గురురూపంలో, అవతరించి దేశకాలమాన పరిస్థితులను బట్టి నామోపదేశం చేస్తారు. సత్యయుగంలో నారాయణ మంత్రం, త్రేతాయుగంలో రామనామం, ద్వాపర యుగంలో కృష్ణనామం సుప్రసిద్ధములు. అలాగే కలి యుగంలో గురురూపంలో వచ్చిన అవతార పురుషులు ఒక్కొక్కరు ఒక్కొక్క నామమిచ్చినారు. ఒక యుగంలో ఒక కాలంలో ఇచ్చిన నామం తరువాత కాలంలో ఇవ్వలేదు. అలాగని దానికి విలువలేదని కాదు. నామమంత్రమనేది గురువు ద్వారా పొందిన మనం తరించగలము. నారాయణ నామ మంత్రముతో, నారదుడు, ప్రహ్లాదుడు లాంటి భక్తులు ఎందరో తరించారు. నామములో వున్న శక్తిని అనేక ఘటనల ద్వారా లోకానికి చాటిచెప్పారు. రామనామంతో హనుమంతుడు, శబరి, వాల్మీకి లాంటి మహాభక్తులు తరించినారు. అంతేకాదు లోకానికి పూజనీయులైనారు. ఇక ద్వాపరంలో కృష్ణనామంతో గోపికలు, వుద్ధవుడు, విదురుడు, సుధాముని లాంటి భక్తులెందరో తరించినారు. ఈ కలియుగంలో తరించిన భక్తులందరూ నామ మహత్త్యాన్ని చెప్పినవారే. ఇక్కడ భక్తులందరిలో కన్పించే ఒక విషయం మనం తప్పక తెలుసుకోవాలి. తరించిన ప్రతి భక్తుడు గురువు ద్వారా నామాన్ని పొందిన పూర్ణ సమర్పణ, శ్రద్ధ, విశ్వాసముతో గురువుని సేవించి తరించారు. ఇది భక్తలందరిలో మనకు కన్పిస్తుంది.

ఈ కలియుగంలో నామ మహత్త్యమును చాటిచెప్పిన వారిలో భక్త ఛోకా మేళా ఒకరు. అంటరాని వాడుగా జన్మించి పాండురంగ నామంతో తరించాడు. ఒకసారి పాండురంగని దర్శనార్థం పండరిపురం పోగా అంటరానివాడని వెనక్కు పంపివేసినారు. అయినా ఆయనకు నామజపంలో విశ్వాసం తగ్గలేదు. పొలంపని చేసుకుంటూ జీవించే ఛోకామేళా బావిలో పనిచేస్తుండగా మట్టి విరిగిపడి పదిహేను మంది చనిపోయారు. వారిలో ఒకరు ఛోకామేళా. ఇది జరిగిన కొన్ని రోజులకు పాండురంగడు నామదేవుని కలలో కనిపించి, ఈ వృత్తాంతం అంతా చెప్పి, నా దర్శనము కోసం ఎంత

తపించారు. ఛోకామేళా జీవించివుండగా రాలేకపోయాడు అతని ఎముకలు తెచ్చి నాగుడి ముందు సమాధి చేయమని కోరగా నామదేవులు ఇలా అన్నారు. ప్రభు పదిహేను మంది చనిపోయారంటున్నారు. వారిలో ఛోకామేళా ఎముకలు ఏవో ఎలా గుర్తుపట్టాలి అని అడిగాడు. పాండురంగడన్నాడు. ఎముకలు చెవి దగ్గర పెట్టుకుని విను. ఏ ఎముకలు నా నామాన్ని జపించునో అవే ఛోకామేళావి అని చెప్పగా అలాగే చేసాడు నామదేవుడు. ఛోకామేళా ఎముకలు అతిశ్రావ్యముగా పాండురంగని నామమును జపిస్తున్నవి. వాటిని తెచ్చి పాండురంగని ఆలయం ముందు సమాధి చేశాడు. దానిని ఇప్పటికి మనం చూడవచ్చును.

నామజపం శ్రద్ధ విశ్వాసంతో చేసిన ఇలాంటి అద్భుతాలు జరుగును. రాముడు శబరికి బోధించిన నవదాభక్తి సోపానాల్లో అయిదవ భక్తిగా ఇలా చెప్పారు.

**మంత్రజప యమ ధుడ బిస్వాసా।**
**పంచమ భజన సో బేద ప్రకాశా॥**

మంత్ర జపం స్వర్గవిశ్వాసంతో చేయమని చెప్పాడు. గురుమంత్రం యొక్క అర్థం తెలుసుకుని విశ్వాసంతో జపించిన దాని అనుభవం, అనుభూతి స్పష్టంగా కలుగుతుంది. నామమహత్యం గురించి అవతారవాణిలో అవతార్‌సింగ్‌గారు పదసంఖ్య 311లో ఇలా చెప్పారు.

**311** **సర్వరోగ నివారిణి నామం,**
**దుఃఖాలను బాపును నామం**
**నామం నరులారద్భుత శక్తి,**
**చెడును మంచి చేయును నామం"**

నామజపమే సంసారంలో అన్ని రోగాలకి మందు. నామమే సర్వశక్తి వంతమైనది. మన ఆగిపోయిన పనులన్నీ నామజపంతోనే జరుగును. అజ్ఞాన అంధకారం ఆలమైన వారికి నామమే వెలుగు చూపునది.

ఏ ఇంటిలో నిరంతరం నామజపం జరుగుతుందో ఆ ఇల్లు స్వర్గమవుతుంది. పూర్ణ సద్గురువు ఈ నామవ్యాపారి. ఆ నామమే నిరాకారం. ఇది పొందిన వాడు నిరంకారీ. నామ జపం చేయువారు జీవనంలో అన్ని విధాలుగా ఆనందిస్తారు.

ఈ యుగ ధర్మాన్ననుసరించి సద్గురు బాబా హరదేవ్‌సింగ్‌జీగారు

**"తుహీ నిరంకార్, మై తేరీ చరణహ, మే నూ భక్ష్‌లో"**

అనే నామ మంత్రాన్ని ఇస్తున్నారు. దీన్ని ఎలా జపించాలి? ఏ సమయంలో జపించాలి కన్నులు మూసి జపించాలా? కన్నులు తెరిచి జపించాలా అని ఢిల్లీ మీటింగ్‌లో ఒక మహాత్ముడు అడిగిన ప్రశ్నకి బాబాజీ సమాధానం చాలా సహజంగా, సరళంగా చెప్పారు. మనం శ్వాస ఎంత సహజంగా తీసుకుంటామో అలాగే నామజపం సహజంగా జరగాలి అన్నారు. మనం మెలుకువతో ఉన్నా, నిద్రిస్తూ ఉన్నా, పనిచేస్తూ ఉన్నా, తింటున్నా, తిరుగుతున్నా, మనకు తెలియకుండానే శ్వాస ఆడుతూ వుంటుంది. అలాగే నామ జపం కూడా సహజంగా నిరంతరంగా జరగాలి. నామ జపమే మనకు రక్షా కవచంగా పనిచేస్తుంది. ఈ కలియుగంలో నామంతోనే తరిస్తారని మహాత్ములు బోధిస్తున్నారు. మనం సద్గురు ద్వారా పొందిన నామాన్ని జపిస్తూ జీవనం సఫలం చేసుకుందాం.

# నిదానమే ప్రధానం

– డి. బాల సరస్వతీ,
కె.పి. హెచ్.బి. కాలనీ, హైద్రాబాద్

ప్రతీ మనిషి ఆశా జీవి అని చెప్పవచ్చు. ఆశావాదం లేకపోతే మానవ ప్రగతిసాధ్యం కాదు. చేపట్టిన పని నిర్విఘ్నంగా కొనసాగాలనీ, సత్ఫలితాలను పొందాలనీ ఆశించడం మానవనైజం. ప్రయత్నంతో పాటు భగవంతుని సహాయం కూడా అవసరం. భగవంతుడు ఎవరనగా నిరాకారుడనీ, తెలుసుకొని తూహీ నిరంకార్, తూహీ నిరంకార్, అని ఆత్మ పరమాత్మను స్మరిస్తూ పరమాత్మలో కలిసిపోతుంది.

ఈనాటి పరుగుల ప్రపంచంలో ఒక్క క్షణమైనా తీరిక లేకుండా వేగవంతమైన జీవనశైలికి అలవాటు పడిన మనకు "నిదానమే ప్రధానం" అన్న జీవన సూత్రంలో మనిషికి కావల్సిన లక్షణాలలో పరిశీలనాశక్తి ఒకటి. ప్రతినిత్యం మన ముందు జరుగుతున్న ఎన్నో సంఘటనలు, చూస్తున్న ఎన్నో వస్తువులు, వింటున్న ఎన్నో విషయాలతో పాటు తనను తాను గమనించకపోవుటకు కారణం మనలో పరిశీలనా శక్తి లోపం.

ఉదా।। ఇద్దరు మిత్రులు కాలినడకన కాశీయాత్రకు ప్రయాణమై పగలంతా నడిచి, నడిచి అలసిపోయి ఒకరాత్రి ఒక గ్రామం పొలిమేరలో బసవేసి ఉదయం ప్రయాణం సాగించాలని నిర్ణయించుకొని అక్కడే ఒక గుడారం వేసుకొని విశ్రమించారు. వారిలో ఒకడు గాఢనిద్రలో వున్న తన స్నేహితుని లేపి మిత్రమా! పైకి చూడు! ఆకాశం ఎంత నిర్మలంగా వుందో చల్లని చంద్రుడు మనసు కెంత ఆహ్లాదాన్నిస్తున్నాడో, ఆ ప్రక్కనే మినుకు మినుకుమంటూ తారలు కంటికి మరింత విందుచేస్తున్నాయి అని అన్నాడు. రెండవ మిత్రుడు మిత్రమా! మన గూడారాన్ని ఎవరో ఎత్తుకు పోయారు. నిజంగానే చుక్కలు కన్పిస్తున్నాయని ఆందోళనగా జవాబిచ్చాడు. మొదటి వ్యక్తి కళ్లు తెరవగానే గుడారం వుందో లేదో గమనించలేదు. ఆకాశంలో చుక్కలు లెక్కపెట్టసాగాడు. రెండవ వ్యక్తి కళ్లు తెరవగానే గుడారం లేదని గ్రహించాడు. అలాగే మన ముందు జరుగుతున్న విషయాలను, ఆత్మను పరిశీలించుకునే శక్తి లేకపోతే మనం ఎన్నో సమస్యల్ని ఎదుర్కోవాలి. కావున మన జీవితం సాఫీగా, సవ్యంగా సాగటానికి పరిశీలనా శక్తి ఎంతైనా అవసరం అని గ్రహించాలి. విభిన్న మనస్తత్వాలు గల మనుష్యులతో పనిచేయవలసి వచ్చినప్పుడు ఓర్పుతో విని అందులో మంచిని మాత్రమే స్వీకరించి, చెడును విస్మరించే విచక్షణ ఒక్క సద్గురు హరదేవ్‌సింగ్‌జీగారి జ్ఞానం పొందిన వారికి మాత్రమే సాధ్యం. శకుని మాటలు విని దుర్యోధనుడు, దుర్యోధనుని మాటలు విని కర్ణుడు విచక్షణా జ్ఞానాన్ని కోల్పోయి ఎంత విధ్వంసం సృష్టించారో మహాభారత సంగ్రామం తెలియచేస్తుంది. పాలలోని నీళ్ళను

వేరుచేసి, పాలనే స్వీకరించే శక్తి హంసకు, ఇసుక నుండి పంచదారను వేరు చేసి, పంచదారనుమాత్రమే స్వీకరించే గుణం చీమలకు వుంది. ఏ భాషా భావం తెలియని మూగజీవులే మంచి చెడుల మధ్య తారతమ్యం గ్రహించి వ్యవహరించ గల్గినప్పుడు భగవంతుడు మనిషికి ప్రత్యేకంగా ఇచ్చిన బుద్ధిలో మంచిచెడుల వివేకం లేకపోతే అందుకు బాధ్యులు జ్ఞానం పొందనివారే. పరిశీలనా, ఏకాగ్రతా శక్తులు పెంచుకోవాలంటే నిశ్చలమైన మనసుకి సద్గురుజ్ఞానం చాలా చాలా అవసరం.

మహాభారత గ్రంథాన్ని వ్రాయటానికి "వ్యాసుడు" వినాయకుని సహాయం అర్థించాడు. గ్రంథాన్ని వ్రాసేందుకు చెప్పేదాని భావాన్ని పూర్తిగా అర్థం చేసుకుని వ్రాయాలి అన్న "వ్యాసుని" నిబంధనను వినాయకుడు అంగీకరించాడు. మనసు మన అధీనంలో లేకపోతే ఏ పనిలోవారైనా నైపుణ్యతను సాధించలేము. ఆకర్షణా వికర్షణల యుగంలో మనసు పరిపరివిధాల పరుగులు తీస్తుంది. వస్తువైభోగాల వైపు పరుగులు తీసే మనసును అదుపులో పెట్టుకొని ధ్యేయ వస్తువులపై ఏకాగ్రం చేయటానికి ప్రయత్నించాలి. మన మనసు క్షణిక ఆనందాలకు అధీనం కాకుండా మనోనిగ్రహంతో ముందుకు సాగితేనే జీవితంలో లక్ష్యసాధన సవ్యంగా ఉంటుంది. శాంతిలేని సుఖం ఒక భ్రాంతి.

ఒక కన్ను చూపు కోల్పోతే దాని ప్రభావం వల్ల రెండవ కన్ను చూపును ఎలా కోల్పోతుందో అలాగే, ఎప్పుడైతే మనిషి శాంతిని కోల్పోయాడో అప్పటి నుండి ఆనందానికి దూరం అవుతూ వచ్చాడు. రోజు రోజుకి పెరుగుతున్న ఆధునిక శాస్త్ర పరిజ్ఞానం మనిషికి ఆనందం ఇవ్వాలని ఎంత ప్రయత్నించినా అది ఇచ్చే ఆనందం నేతిబీరకాయలోని నేతిచందంగా తయారవుతుంది. ఒక్క సద్గురు జ్ఞానం పొందినవారు మాత్రమే పరమాత్మను ఏమి అడగనవసరం లేకుండానే అవి పరమాత్మే ఇస్తాడు. మనకు ఎప్పుడు ఏది అవసరమో పరమాత్మకు తెలుసు. ఎప్పుడు ఇవ్వాలో కూడా తెలుసు. సద్గురు జ్ఞానం పొందని వారందరికీ తెలియచేసి ఆనందింపచేద్దాం.

## గురుభక్తుల గుర్తింపు

గురుభక్తుల గుర్తింపు వారి హృదయాలలో అందరి ఎడల ప్రేమ మరియు గౌరవము వుంటుంది. వీరి వచనాలు నమ్రతగ ప్రేమతో వుండాలి. ఆచరణ గూడా అలాగే వుండాలి. వాక్కు – కర్మ ఒకటై వుండాలి. అప్పుడే గురుభక్తుడని పిలువబడుతాడు.

– నిరంకారీ బాబా హరదేవసింగ్‌జీ మహారాజు

# జీవనం

– ఆర్. రామసీత, కోలమూరు

సామాన్య జనులతో భుజం కలిపి పనిచేసినప్పుడు, మనలో నమ్రత కలుగుతుంది. వారి మధ్య కూర్చున్నప్పుడు, మనం కూడా వారిలాంటి వారిమనే భావన నమ్రత కలుగుతుంది. మనం వారికి సహాయమందించే వారిగా ఉండేందుకు ప్రయత్నిస్తాం. ధనసంపదలు మనలను పాపాలవైపుకు లాగుతాయి. కనుకనే మనం ధన సేవ చేస్తాం. ధనసంపదల వ్యామోహం మనలను గర్విష్టులుగా చేస్తుంది. మనం ఇతరులకన్నా గొప్పవాళ్ళమని భావిస్తాం. ఇలా మనలో ఇతరులపై అధికారం చెలాయించే గుణం (అహంకారం) కలుగుతుంది. మనం ధనాన్ని, సత్సంగుల క్షేమం కోసం, మరియు సాధు, సంతుల, సేవకోసం వినియోగిస్తే, సద్గురు సంతసించి, వారియొక్క ఆశీర్వాదం పొందగల్గుతాము.

**పరమాత్మను ఏమి కోరాలి?**

మనం పరమాత్మను ఏమి కోరాలి? నాకేమీ వద్దు. నాకేమీ తెలియదు. ఇహంతో పనిలేదు. నా హృదయంలో నిన్ను దర్శించాలి, ఇదే శ్రేష్ఠమైన కోరిక. సత్యజ్ఞాన సముపార్జనకు ఇదే తొలి అర్హత. భగవంతుడు జ్ఞానసశ్రీపుడు. ఈ సత్యం తెలిసిన నాటి నుంచి ప్రతీ మానవునిలోనూ చైతన్యం మొదలవుతుంది. ఆ చైతన్యం సంస్కారాన్ని నిద్రలేపుతుంది. సంసార, మనోవాక్కాయ, కర్మలను శుద్ధి చేస్తుంది. ఈ శుద్ధిభావంలోను, బాహ్యంలోనూ, ఆవహించి వుంటుంది. అంతరంగంతో మొదలైన శుద్ధి, బాహ్య ప్రపంచంలోనికి వచ్చి, మన చుట్టూ ఆవహించియున్న, ఎన్నో మాలిన్యాలను శుద్ధి చేస్తుంది. అప్పుడు మానవుడు మహనీయుడౌతాడు. ఈ మహనీయుని చల్లని చూపు, మాట, స్పర్శ, సన్నిధి ఇవన్నీ కుసంస్కారములను, దుర్వర్తనులను సైతం మారుస్తాయి. ఈ అవకాశం ఇతర జీవులకు లేదు. చింతనపరుడైన మానవునికే వున్నది. ఇది మరిచిపోతే మానవత్వాన్ని మరిచిపోయినట్లే. ఈ నిరాకార పరమాత్మ యెడల భక్తి భగవంతుని యొక్క ఎరుక పొందినవారలకు, అన్ని భ్రమలు, భ్రాంతులు అంతరిస్తాయి. సద్గురు ఆశీస్సులు పొందిన వ్యక్తి, నిరాకార పరమాత్మ యొక్క నిజతత్వమును తెలుసుకొని, భగవంతునితో యోగం పొంది, దివ్యమైన జీవనం కొనసాగిస్తాడు. తనువు, ధనం, మనస్సు, అర్పించి, నిష్కళంకమైన, నిస్వార్థమైన సేవచేస్తాడు. అటువంటి పావన పురుషుల పాదధూళితో ఈ అవని పునీత మౌతుంది. అమృతంకంటే మధురమైనది, భగవంతుని గుణగానం. అది ఎల్లప్పుడు కూడా ప్రశాంతతను, సంతోషాన్ని ప్రసాదిస్తుంది. ప్రాపంచిక వస్తువుల ప్రయోజనం, ఎల్లప్పుడూ ఒకే విధంగా నుండదు. వాటి ఉపయోగం మారుతూ వుంటుంది. ఒకప్పుడు ఉపయోగకరమైనది, మరియొక్కప్పుడు హాని చేయవచ్చును. పాలు శరీరమునకు ఆరోగ్యమని మనందరికీ తెలుసు. కాని డయేరియా సోకిన వ్యక్తిని పాలు త్రాగవద్దని వైద్యులు చెప్తుతారు. దైవ స్మరణమునకు సుఖంలోనూ, దుఃఖంలోనూ కూడా ఆనందాన్నిస్తుంది. భగవంతునితో దృఢమైన అనుబంధం ఏర్పరుచుకున్న భక్తుడు ఎన్నడూ ఎడబాటుకు లోనుకాదు. అతడు ఎటువంటి పరిస్థితిలోనైనా వాని ఉత్కృష్టమైన సద్గుణములను వదలడు.

# మానవుడు మహోన్నతుడు కావాలంటే గురువు అవసరమా?

*- జి.యం.రావు, భరత్‌నగర్ కాలనీ, హైద్రాబాద్.*

మన శాస్త్రాలలో పురాణ గ్రంథాలలో గురువుకు అధికమైన ప్రాధాన్యత ఇచ్చారు. **గురు బ్రహ్మ, గురుర్విష్ణు, గురుర్దేవో మహేశ్వర, గురుసాక్షాత్ పరబ్రహ్మ** అన్నారు. త్రిమూర్తులైన బ్రహ్మ, విష్ణు, మహేశ్వరులు కూడా చేయలేని పనిని గురువు చేస్తాడని తెలియచేసిన వారు. గురువు శుద్ధుడు, పాప రహితుడు, పుణ్యాత్ముడు, తపస్వి, పరోక్షజ్ఞాని భక్తుడు ఆచరించి చూపువాడు, దైవమును చూపే ద్రష్ట బ్రహ్మ భౌతిక ప్రపంచాన్ని సృష్టిస్తే గురువు ఆధ్యాత్మిక ప్రపంచాన్ని సృష్టిస్తాడు. కాబట్టి గురువును బ్రహ్మతో పోలుస్తారు.

అన్ని జన్మలకన్నా మానవజన్మ ఉత్తమమైనదని దేవతలు కూడా ఒప్పుకున్నట్లుగా మన శాస్త్రాలు తెలియచేయుచున్నవి. జన్మమెత్తిన ప్రతి జీవి చనిపోవుట సహజం. జీవించే మధ్య కాలమును గురించి మానవుడు ఆలోచించుట చాలా అవసరం. బ్రతకటానికి తిండి, కట్టడానికి బట్ట, ఉండటానికి ఇల్లు ఎంత అవసరమో, ఆదర్శ ప్రాయమైన జీవితానికి గురువు కూడా అంతే అవసరం. మనకు చాలామంది గురువులున్నారు. వారిలో మొదటిగురువు తల్లి, రెండవ గురువు తండ్రి. మూడవ గురువు మన జీవిత పరమావధిని గురించి తెలియచేయటమే కాక ఉత్తములుగా జీవించుటకు సత్‌సాంగత్యములు చేయుటకు ఉత్తమమైన గురువు ఎంతో అవసరం. మనం ఎన్ని గ్రంథాలు చదివినా, ఎంత ఉత్తములుగా ఉన్నా జీవన్ ముక్తులు కావటానికి గురువు అవసరం కావాలి. అంతే కాదు ప్రతి విషయంలోను, ప్రతి పనిలోను మనకు సహకారమందించే గురువు కావాలి. "దైవ మానుష రూపేణా" అన్నారు కదా! భగవంతుడు తనను నమ్ముకున్నా భక్తులపై కృపాకటాక్షాలను సూటిగా కాకుండా రకరకాలుగా గురుదేవుల ద్వారా సత్‌పురుషుల ద్వారా అందిస్తూ ఉంటారు. గురువు తన శిష్యుడు జ్ఞాన సంపన్నుడయ్యే వరకు వదిలిపెట్టే సమస్యే లేదు. కాబట్టి ఆదర్శప్రాయమైన జీవితానికి ఉత్తముడైన గురువు అవసరం. గురువును సామాన్య మైన వ్యక్తిగా భావించరాదు. సృష్టిలో మానవునికి భగవంతుడు ప్రసాదించలేని దానిని గురువు తన శిష్యునికిచ్చి కాపాడగల సమర్థుడు. సద్గురుని కృపను పొందిన సామాన్యమైన వ్యక్తి మహనీయుడుగను, సద్గురు ఆశీర్వాదమున్న మానవుడు ఏ కార్యం తలపెట్టిన సఫలీకృతుడు కాగలడు. సద్గురువునీ వెంటనే ఉన్నాడును నమ్మకం నీకున్న ఎట్టి పరిస్థితుల లోను పతనం చెందే అవకాశం కలుగనేరదు.

మనసు చెప్పినట్లు వినక సద్గురుని ఇచ్చాను సారం నడుచుకొను మానవుడే బుద్ధిమంతుడుగను,

సంఘంలో గౌరవనీయుడగును. భక్తి ప్రపత్తులతో జీవితాన్ని గడిపి అంతిమమున భగవత్ సన్నిధికి చేరుటకు మార్గం సులభతరం అగును. తనువు, మనసు, ధనం సర్వస్వమును సద్గురుని పాదపద్మముల చెంత సమర్పించినవాడు నిత్యజీవితానందమును పొందును. ఈ విధంగా జీవితం అనే నావను సంసారమనే సాగరంలో నడపగల శక్తి తత్పరలతో కూడిన మానవుడు మహోన్నతుడు కాక మరేమవ గలడు? లోకులను ఆశ్రయించిన మానవుడు ఎల్లప్పుడు దాస్యజీవితమును అనుభవించవలసిన పరిస్థితి ఏర్పడును. అట్లుగాక గురువుతో సన్నిహిత సంబంధమేర్పరుచుకున్న భగవంతుని సన్నిధికి తీసికొని పోగల ద్రష్ట. నీళ్ళను చేప ప్రేమించు రీతి గురుసుందర రూపమునుప్రేమించుము. నీవు ఒక సంవత్సరంలో చేయుచున్న పనిని సద్గురువు ఒక్కరోజులో చేసి చూపించగల శక్తివంతుడు. గురువు ఆధ్యాత్మిక, మాతా పితలు అని వేదశాస్త్రాలు ఘోషించుచున్నవి. సద్గురుని విడిచిన వారికి ముల్లోకముల్లో తావే దొరకదు. గురువు అవతార పురుషుడు. అట్టివారి ఆవిర్భావం వల్ల పుడమి పులకరిస్తుందన్న మాట జగమెరిగిన సత్యం. అజ్ఞానమనే అంధకారాన్ని పోగొట్టి జ్ఞానజ్యోతిని దర్శింపచేసే వాడే గురువు. గురుశబ్దం ఎల్లప్పుడు స్మరించినందువల్ల జీవితం యొక్క లక్ష్యం సఫలమగును. గురువును మనసా, వాచా, కర్మనా నమ్ముకొని ఆయన ఆజ్ఞానుసారం జీవితమును గడుపు మానవుడు మహోన్నతుడు కాగలడనుటలో ఎట్టి సందేహం లేదు.

నిరంకారీ జ్ఞాన స్వరూపులు, సద్గురువులైన శ్రీ బాబా హరదేవ్‌సింగ్‌జీ మహారాజ్‌గారు వారి శిష్యులకు, నిరాకారుడైన పరమాత్మను దర్శనం చేయించగల పుణ్యపురుషులు. వీరిశిష్యులు వారు చెప్పు ప్రవచనములను శ్రద్ధగా విని, జీవితానికి అన్వయించుకొని, సంసారమును ఎట్టి ఒడుదొడుకులకు లోను కాకుండా సంఘంలో గౌరవ ప్రదంగా బ్రతుకుచూ ఫలానావారికి ఈలాంటి సద్గురువు లభించుట వారి శిష్యులు ఏ జన్మలోనో చెసుకున్న పుణ్యఫలితమని భావించుచున్నారు. ఈలాంటి సద్గురువులు లభించిన మానవులు ఉన్నతస్థితికి చేరుట తథ్యం.

# అమ్మా నీవు హృదయంలో నిండి ఉన్నావు

- కె. సుశీలారాణి, హైద్రాబాద్.

తల్లి యొక్క ప్రేమపూర్వక ఆశీర్వాద బలంతోనే వ్యక్తి విజయాలను సాధిస్తాడు. తల్లి యొక్క వాత్సల్యం గురించిన ప్రస్తావన ధర్మగ్రంథాల్లో కూడా, సీతామాత పార్వతీదేవి రూపంలో వర్ణింపబడింది. **"సియారామ్ మమ్ సబ్ జగ్ జానీ కరహు ప్రణామ్ జోరి జుగ్ పానీ"** తులసి దాసు ద్వారా రచింపబడిన మానసచరితంలోని ఈ పంక్తులు భక్తుని యొక్క తీవ్రమైన కాంక్షను తెలియ చేస్తాయి. సీతమ్మ తల్లికి రామునితోనే ప్రపంచం. ప్రేమ భక్తి యొక్క సౌందర్యం ఇదే. ఇందులో తల్లి యొక్క వాత్సల్యం ప్రేమ మరియు ఆశీర్వాదం మిళితమై ఉంటుంది. రామునికంటే ముందు సీతమ్మని, కృష్ణుని కంటే ముందు రాధని తలుచుకొని, అప్పుడప్పుడు కేవలం రాధమ్మ తల్లి అని తలుచుకుంటూ కూడా భక్తుడు ఆనందభరితుడౌతాడు.

భక్తి యొక్క మహత్యంతో కూడుకున్న పూజ్య మాతాజీ మాతా సవిందర్ కౌర్‌జీ, సద్గురు బాబా హరదేవ్‌సింగ్‌జీ మహారాజ్‌గారి ధర్మపత్ని అర్ధాంగిని. 1980 సం॥లో సద్గురువు రూపంలో గురుదేవులు హరదేవులు ప్రకటమైనప్పటి నుండి నేటివరకు వారు బాబాజీతో వెన్నంటి ఉన్నారు. కళ్యాణ యాత్రలలో సంతు సమాగాలలో సౌమ్యంగా ఉండే పూజ్యమాతాజీ వరదాయిని, మౌనంగా, శాంతంగా ఉండి దర్శించి భక్తులను భక్తిభావంతో నింపుతారు. వారి రూపం అందరినీ ఆకర్షితులను చేస్తుంది. ఎప్పుడైనా, ఏ కారణం చేతనైనా పూజ్యమాతాజీ, బాబాజీగారితో పాటుగా, వేదికపై లేకపోతే భక్తుల కళ్లు వారి కోసమై వెదుకుతూ ఉంటాయి. భక్తులకు ఏదో వెలితిగా అనిపిస్తుంది.

మాతా సవిందర్‌జీని దర్శించుకొని భక్తులు, అలనాటి యుగాల్లో సీతమ్మ తల్లి పార్వతీ దేవిలు కూడా ఈవిధంగానే సద్గురువులతో తోడుగా ఉండే నిరంతరం జనకల్యాణం చేసుకుంటూ వెళ్ళేవారేమో అనిపిస్తుంది. సమాగాల్లో గంటల తరబడి, గేయాలు, కవిత్వాలు, వ్యాఖ్యానాలు జరిగాక, గురుదేవుల ఆశీర్వాదం కురుస్తుంది. అంతవరకూ పూజ్యమాతాజీ ప్రారంభం నుండి, చివరి దాతా మౌనంగా కూర్చుని ఉంటారు. ఆంగ్లం, హిందీ, పంజాబీ భాషలలో కోవిదురాలైన పూజ్య మాతాజీగారు హృదయాలను చూరగొనే మంచి వక్త అయి వుండికూడా మౌనంగా భక్తులను ఆశీర్వదిస్తారు. మరొక వైపు మానవునికి బాల్యంలో మాటలు రావు కాని, మాట్లాడటం వచ్చాక మౌనంగా ఉండటం రాదు. సహజంగానే, పూజ్య మాతాజీగారి వ్యక్తిత్వం, మితభాషణం, మధుర భాషణ మరియు అవసరానికి తగినంత మాత్రమే మాట్లాడాలని చెప్పకనే చెప్తుంది.

పూజ్య మాతాజీ వాత్సల్యం యొక్క భాండాగారం. మొదట్లో తమ పుత్రికలైన సమతా, సుదీక్షా, మరియు రేణుకాజీ మరియు ఇప్పుడు మనమడు హార్దిక్, మనమరాలు సంప్రీతిల సంరక్షణలో మమతా, భక్తి, కర్మనిష్టలతో ఎప్పుఇూ విరామం లేకుండా ఉంటారు. తమ తల్లిదండ్రులకు జీవితాంతం సేవచేసి ముఖ్యంగా వారి చరమదశలో పూజ్య మాతాజీ తన్మయత్వంతో సేవ చేసిన విధానం, అందరినీ ఆశ్చర్యపరుస్తుంది. మిషన్ యొక్క ముఖ్య కార్యాలయం (ఢిల్లీ)లో సేవాదారులు ఎప్పుడూ ముందుంటారు. వరదాయిని అయిన పూజ్యమాతాజీ వద్ద సహజంగానే అందరికీ ఆశీర్వాదం లభిస్తుంది. ఎవరు అభ్యర్థించనవసరం లేదు.

సద్గురుబాబాజీగారితోపాటుగా ఈ ఆధ్యాత్మిక విప్లవానికి పూజ్య మాతాజీ , బాబాజీగారితో చేయికలిపి లక్షలకొలది భక్తులకు కొత్త జీవితాన్ని ప్రసాదిస్తున్నారు. జనవరి 12వ తేదీన పూజ్యమాతాజీ జన్మదినం సందర్భంగా శాంతియుత, వరదాయిని స్వరూపమైన మాతాజీ గారు చిరాయువుతో జీవించాలనిఅభిలషిస్తూ భక్తులు ఆశించేది

**మాన్ నహీ తూ నాద్ హై అన్‌హద్**

**హర్ దిల్కే పాస్ హై హైబేహద్**

# మాతృశ్రీ వచనామృతం

సద్గురువుల ప్రేమను పొంది హృదయం చల్లబడుతుంది.

**- నిరంకారీ రాజమాత**

సాధుమహాపురుషులారా! ప్రేమతో పలకండి - ధన్ నిరంకార్‌జీ. నేడు అందరూ మహాత్ములు ప్రతి సంవత్సరం మాదిరిగానే కలిసి గుమికూడాము. భిన్నమైన భాషలు, వేషభూషణలతో అందరూ కలిసి కూర్చుని ఉన్నారు. ఎవరో చెప్పినట్లుగా

**వివిధ రంగుల పూసలు ఈవిధంగా కూర్చబడ్డాయి**
**ఏవిధంగానైతే పిచ్చివాళ్ళంతా ఒకచోట కూడినట్లుగా**
**రంగ్-బిరంగే మోతీ ఎస్ దాగే విచ్ పిరోయెనె**
**విసే దెదేవానే సారే అకట్టె హోయెనే**

మహాత్ముల్లారా! మీ అందరికీ తెలుసు మనమంతా గృహస్థులం. ఎవరి దగ్గర మనకు ప్రేమ లభిస్తుందో అక్కడే మనమంతా కూర్చుంటాం. మనలను దూషించేవారివద్ద మనం ఎప్పుడూ కూర్చోము. సంసారంలో ఎన్నో జరుగుతూ ఉంటాయి. అయినా సద్గురువు యొక్క ఆశీర్వాదం కోసం మనమంతా ఇక్కడకు చేరతాం. ఇంతవరకు 5 లేదా 6 గం॥ల నుండి, మనదేశంలోని అన్ని భాషల వారి నుండి ప్రవచనముల ద్వారాకానీ గేయముల ద్వారా కానీ కవిత్వం రూపంలో కాని వారి వారి మనో భావాలను వింటున్నాం. భాష అర్థం కాకపోయినా, సద్గురువుల పేరు వింటూనే ఆ భక్తులు సద్గురువు వద్ద పొందిన ప్రేమ, ఆప్యాయతలు స్ఫురణకు వస్తాయి. ప్రపంచంలోను ఎంతో ప్రేమను పశు పక్ష్యాదుల్లో కూడా చూస్తాం. అందుకే చంద్రుణ్ణి చకోరపక్షిని ప్రేమకి చిహ్నంగా చెప్తుకుంటారు.

చంద్రుడు మనకు ఎన్నో వందల వేలమైళ్ళ దూరంలో ఉన్నాడని అందరికీ తెలుసు. కాని చకోరం భూమిపైన ఉంది. చంద్రునివైపు ముఖం ఉంచుకొని కూర్చుంటుంది. అదేవింగా సాధులు, తమ సద్గురువు దర్శనం కోసం పరుగు పరుగున వస్తారు. నేను ముందుగా చెప్పినట్లుగా, పేర్లు ఎంచుకొంటూ పోతే, పంజాబ్ హరియాణా ఇలాగా ఎన్నో ఉన్నాయి. అందరికి ఇక్కడికి వచ్చాక స్వాంతన లభిస్తుంది. వారి హృదయాలు శాంతిస్తాయి. అందుకే ఆవిధంగా అంటారు.

**సంత్ పాయీ గురి సతి గురి పూరె**
**సుఖ్ ఉపిజె బాజె అన్‌హాద్ తూరే**

పరిపూర్ణమైనసద్గురువు లభించడంతో నీస్మరణతో అనంతమైన సుఖం పొందుతారు.

ఎవరిలో అయితే శాంతి ఉంటుందో, సంతోషం కల్గుతుంది. అంటే వారింట్లో శుభాలు జరిగి, సన్నాయి మేళం విన్పిస్తుంది. నా ఇంట్లో కళ్యాణం జరిగింది. మందభాగ్యుడు గురువును పొందాడు అని ఒక మహాత్ముడు చెప్పాడు. అంటే గురువు ద్వారా నేను హరిని పొందాను అని అర్థం. ప్రపంచంలో మనం చూస్తూనే ఉంటాం. మనకు పరిచయం లేనివారిని ఆహ్వానించము. మనకు ఎదురైనా వారిని పలకరించం. అదే మనకు తెలిసిన వారు ఎదురైతే, గంటలతరబడి నిలబడి మాట్లాడతాం. ఈవిధంగానే ఈ భక్తులు కూడా పరమాత్ముని జ్ఞానం పొంది, కీర్తిస్తారు ప్రపంచాన్ని తెలుసుకోకుండా మానవుడు జీవిస్తున్నప్పటికీ, అందుకే అంటారు.

**జానే బిను న హోయి పర్‌తీతీ**
**భిను పరితీతీ హయి న ప్రీతి**

గుర్తించకుండా సాక్షాత్కారం (దర్శనం) కాదు దర్శనం కాకుండా ప్రేమ కలగదు.

ఎవరి గురించైనా తెలియనంతవరకూ విశ్వాసం ఏర్పడదు. ఏదైనా లౌకిక వ్యవహారాలు కూడా తెలిసిన వారితోనే జరుపుతాం. ఈవిధంగానే భక్తులు ప్రత్యక్ష పరమాత్ముడు, నిరాకారునితో ఆత్మను యోగం చెందించి, పరమాత్మునిలో మమేకం చెంది అంటారు

**తోహి మోహి మోహి తోహి అంతర్‌కైసా,**
**నీవే నేను నేనే నీవు భేదం లేదు.**

నీవు నాలో, నేను నీలో ఉన్నాము. అటువంట ప్పుడు దూరాలు ఎందుకు, బేధం ఏమిటి? ఎందుకు అందుకే సద్గురువుల సందేశం అందరికీ విన్పించడానికే భక్తులు ప్రయత్నిస్తారు రండి సోదరులారా కలిసి మెలిసి అక్షరాలతో కథలు అల్లుదాం.

సమర్ధుడైన పరమాత్ముడు అందరివాడు. మన ఆత్మలు ఒకటే అయినట్లుగా, ఎవరి శరీరంలోంచైతే చైతన్యం వెళ్ళిపోతే ఇంకా ఏమి లేదు అంటాము. అందుకే మానవజన్మ దుర్లభమని ఇతర జన్మలు ఎన్నో లక్షలున్నాయని క్రిమి, కీటకాలు జలాచరాలు పశుపక్ష్యాదులు పెద్ద పెద్ద జంతువులు అన్నింటిలోనూ మానవ జన్మ మాత్రమే శ్రేష్టమైనది. అందుకే అంటారు

**కబీర్ మానస్ జన్‌ము దుర్లభ్ హై హోయి న బారాబార్**
**జివో బిన్ ఫల్ పాకె భుయి గిరహి బహురి న లాగహి దార్**

చెట్టు నుంచి క్రిందపడిన పండు తిరిగి ఎలా అతుక్కోదో, అదే విధంగా ఈ మానవజన్మను చేజార్చుకుంటే,

**జయి జయి మరై ఫిరిజమి బహత్ సజాయి పయిమా దేసిలయై**
**కరణ్ కరమ్ న జాతో కర్‌తా తిల్ పీడే జివు దాణియు**

అంటే జన్మలు ఎత్తుతూనే ఉంటావు. గానుగలో నూనె గింజలు నలిగినట్లుగా, కొందరు కోపంగా మరికొందరు ప్రేమగా విశదీకరించారు.

**జీవత్ పితర్ నమానౌ కోవూ ముయెం సిరాఘ్ కరాహి**

జీవించి మనతో ఉండాలని కోరుతాం. ఈ పెద్దాయన రాత్రంతా దగ్గుతూ ఉంటాడు, ఆయన నిద్ర పోడు, మనలను నిద్రపోనివ్వడు. ఈయనను మండువాలో వేయండి అంటారు. ఆయన కాలం చేసాక, ఎన్నో కార్యక్రమాలు చేసి యజ్ఞాలు, దానాలు మొదలగునవి చేయటం మనం చూస్తూనే ఉంటాం. దానివల్ల ఒరిగిందేమిటి? అతడు కాలం చేసేసాడు, వేరే శరీరం లోకి వెళ్ళిపోయాడు. పశువు జన్మ నెత్తాడో, పక్షి జన్మ నెత్తాడో తెలియదు. అందుచే మానవునికి మరల మరల సందేశం ఇవ్వబడుతుంది.

**కాలెయాం బిగాడెయా, ఘోలోయాం నాల్ సంవార్**
**మత్ సర్మిందా థివియె, సాయీకే దర్‌బార్**

నీ యవ్వనంలో నీవు యథేచ్ఛగా తిరిగావు. ఇప్పుడు వృద్ధాప్యం వచ్చింది. కనీసం ఇప్పుడైనా మారు. ఈ సమయంలో కేవలం మాటల వల్ల ప్రయోజనం లేదు. ఇటువంటి సాధుల సాహచర్యం లభించటం చాలా అరుదు. ఇతరులు మనకు హోటల్స్, క్లబ్బులు మొదలగు చోట్ల చాలామందే కలుస్తారు. ఎవరినైతే మనం స్నేహితులుగా భావిస్తామో అక్కడ పార్టీలు జరుగుతాయి. ఇక్కడ సాధుల సమ్మేళనం జరిగి పరమాత్మ్ముణ్ణి కీర్తించటం జరుగుతుంది.

**సాధు సంగత్ జీ! ధన్ నిరంకార్!**

**అనువాదం కె. సుశీలారాణి, హైదరాబాద్**

# "రాజమాతాజీ గారి పుట్టినరోజు"

అనురాగానికి ప్రతీక అమ్మ
ఆప్యాయతకు పట్టుకొమ్మ
దైవత్వాన్కి కమ్మని రూపం
మమతానురాగాలకు దీపంగా
జీవితాంతం అవసరాలు తీర్చే
అమృతమూర్తిగా
తాను కాలుతూ కరుగుతూ
బిడ్డలకోసమే
జీవితాన్ని అర్పించిన దేవత
ఓర్పునేర్పుల కలబోత
ప్రేమ, దయగల నేత
మంచి మానవత్వానికి ప్రతిరూపం
మాతృదేవో భవ అంటూ
తల్లిని మించిన దైవం లేదంటూ
మనవేదాలు వేనోళ్ళ శ్లాఘించుచున్నవి
నాల్గు తరాలకు వన్నె తెచ్చిన ప్రేమమూర్తి
సద్గురు హరదేవ మహారాజుకి జన్మనిచ్చిన తల్లికి
మనందర్కి అమ్మ రాజమాతాజీగారి
నిరాడంబరత, నిస్వార్థమే నిజమగు ప్రేమకు తార్కాణం
సత్య, ధర్మ, శాంతి, ప్రేమలే సకలచింతలకు పరిహారం
ద్వేష, అసూయ, లోభ, క్రోధం మానవత్వమునకు
మాయని మచ్చని మదిలో రగిలెడి అగ్గిరవ్వలను
స్మరణ జలములో ఆర్పిన మహితాత్ముని జన్మదిన సందేశం

- కె. సుశీల, భీమవరం

# ఆధ్యాత్మిక సూక్తులు

**- పువ్వుల జగన్నాథ స్వామి, చోడవరం**

ఒక భవన ప్రవేశానికి ఎవరెవరిని పిలవాలో కూడా లిస్టులు తయారుచేయించారు.

ఆ చుట్టుపక్కల ప్రజలందరు ఆ భవనం తయారు అయితే ఆ ప్రదేశం (**Area**) బాగా అభివృద్ధి చెందుతుందని ఆనందపడినారు.

కానీ సంవత్సరములు గతిస్తున్నా ఆ భవన నిర్మాణము మొదలుకాలేదు. కానీ కంప్యూటర్‌లో పొందుపరిచియున్న ప్లాన్ యొక్క కాపీలు మాత్రం ఇంటికి వచ్చిన వారికి ఇస్తూ ఉండేవారు. ఆ భవన నిర్మాణం ఆరంభ శూరత్వంగా మిగిలినది.

జ్ఞాని కూడా తన ఆధ్యాత్మిక భవన నిర్మాణానికి సద్గురువు (ఇంజనీర్)తో జ్ఞానం (ప్లాన్) పొంది, స్మరణ, సేవ, సాంగత్యం (ఆధునాతన వసతులు)తో నిత్యం కృషి చేస్తున్నా, అసూయ, కోపం, ఈర్ష్య, పగ వంటి అడ్డంకులను అధిగమించి అద్భుతమైన భక్తిమార్గంలో పయనించి ఆ నిరంకారుని సన్నిధి చేరాలి. రాగద్వేషాలను విడువని నాడు ప్రవచనములలో ఎంతగా బోధలను చేసినా అవి ఇతరులను ప్రభావితం చేయలేవు. ప్రవచనములను స్మరణ మాత్రమే చేసి, ఆచరించని మహాత్ములను ఏ ఒక్కరు అనుసరించరు. కావున జ్ఞాని ముందుగా తనను తాను సంస్కరించుకొని తదుపరి ఇతరులకు మార్గనిర్దేశనం చేయవలెను. అప్పుడే నిరంకారుని ప్రమాణాలిలు సాకారం కాగలవు. ఆ దేవదేవుని ఆశీస్సులు వెన్నంటే వుంటాయి. ముక్తిదామం తప్పక లభిస్తుంది.

ఎంతో మంది జ్ఞానం పొంది, తదుపరి ఆ విషయాన్నే మరిచి "తీరిక" లేని పనులతో "కోరిక"లు నిండిన మనస్సుతో సుఖశాంతులను పూర్తిగా కోల్పోయి, మోక్ష సిద్ధిని చేరక నావ మాదిరి తమ జీవనయాత్రను సాగిస్తున్నారు.

జ్ఞానులు అలాంటివారిని ఉత్తేజపరిచి నూతన చైతన్యమును, జిజ్ఞాసను నింపి వారిని కార్యోన్ముఖులను చేయాలి.

బాలవేదిక

# అన్నింటి కంటే ఘనమైన యజ్ఞం

-హిందీ మూలం విద్యాప్రకాష్
కె. సుశీలారాణి హైదరాబాద్

అభయారణ్యంలో ఒకసారి భయంకరమైన క్షామం ఏర్పడింది. రాజ్యంలోని ధాన్యాగారంలోని ధాన్యం అయిపోయాయి. నీటికొరత ఏర్పడి ప్రజలు ప్రాణాలు కోల్పోతున్నారు. సంక్షేమ కార్యక్రమాలు అన్ని నిష్ప్రయోజనం అవుతున్నాయి. విరాట్ చక్రవర్తి పండితులను, జ్యోతిష్యులను పిలిపించారు. ఇంద్రుణ్ణి ప్రసన్నం చేసుకోవటానికి ఒక మహాయజ్ఞాన్ని తలపెట్టారు.

శార్గ్ధర్ అనే సాధువు ఆ రాజ్యంలో నివసించేవాడు. ఆ మహాత్ముని ఇద్దరు కుమారులు పత్ని కూడా ఈ కరువు కాలంలో మరణించారు. ఆ మహాత్ముని కుటుంబీకులు మరణించిన వేదన కంటే, ఏదైనా ఉపాయం చేయకుంటే చాలా అధిక సంఖ్యలో ప్రజలు మరణిస్తారని ఆ మహాత్ముడు చింతించేవాడు. ప్రక్క రాజ్యం నుండి ఏదైనా సహాయం ఆశిద్దామని ధాన్యం సేకరిద్దామని అతడు బయలుదేరాడు. కోమల దేశం చేరుకొని అక్కడ ఆ మహాత్ముడు ఒక వ్యాపారి వద్ద ఉద్యోగంలో చేరాడు. ఆ మహాత్ముని కార్యశీలత, విద్వత్తు మరియు ఆచరణ చూసి వ్యాపారి చాలా ప్రసన్నుడయ్యాడు. ఆ మహాత్మునికి నెల జీతంగా, వంద బంగారు కాసులను ఇచ్చాడు. ఆ బంగారు కాసులను తీసుకొని అతడు స్వదేశానికి తిరిగి వస్తూ, సరిహద్దులో ప్రవేశిస్తూనే ఎన్నో వందల మంది ఈ కరువుకాటకం వల్ల బిచ్చమెత్తటం ఆ మహాత్ముడు చూసాడు. ఆయన హృదయం ద్రవించింది. అతడు ఆ బంగారు కాసులను వారందరికీ పంచాడు. తిరిగి ఉద్యోగ ప్రయత్నంలో వెనక్కి మరిలాడు. ఈసారి అతనికి ఒక రైతువద్ద ఉద్యోగం దొరికింది. ఆ రైతు కూడా ఆ మహాత్ముని శ్రమకు, నిజాయితీలకు సంతోషించి, చాలా ధాన్యం, కొన్ని బంగారు కాసులు ఇచ్చాడు. వాటిని తీసుకొని అతడు మళ్ళీ తన స్వదేశానికి వచ్చాడు. అతడు స్వదేశం యొక్క సరిహద్దులో ప్రవేశిస్తూనే కొందరు స్త్రీలు తమ సంతానం ఆకలితో తాళలేక విలవిలలాటం చూసి ఏడుస్తుండటం చూసి తన వద్ద గల బంగారుకాసులతో వస్త్రాలు కొని ధాన్యం, వస్త్రాలు అందరికీ పంచాడు. తిరిగి ఉద్యోగం వెతుక్కుంటూ వెళ్ళిపోయాడు.

ఈసారి అతనికి ఒక ఛండాలుని ఇంట్లో పని దొరికింది. అతడు సంతోషంగా ఆపనిని చేయటం మొదలుపెట్టాడు. వారం అంతా పనిచేసాక, ఆ ఛండాలుడు అతనికి ఐదు రొట్టెలు ఇచ్చాడు. ఆసాధువు ఆ రొట్టెలు తీసుకుని తన దేశానికి చేరుకున్నాడు. అతడు ఒక గ్రామంలో అడుగు పెడుతూనే ఒక దయనీమైన సంఘటన చోటు చేసుకుంది. ఒక రైతుకు ఆరుగురు కుమారులు వారికి ఎక్కడి నుండో ఒక రొట్టె లభించింది. వారందరూ ఎన్నో రోజుల నుండి పస్తులుంటున్నారు. అందుకని ఆ రొట్టెకోసం ఒకరితో ఒకరు తలపడ్డారు. ఈ దృశ్యం

చూసి సాధువు హృదయం కరిగి, వారందరినీ శాంతపరిచి తన దగ్గర కల ఐదు రొట్టెలను వారికి ఇచ్చివేసాడు.

ఆ సాధువు వారిచేతిలో రొట్టెలు పెడుతూనే ఆకాశం గర్జించింది. మెరుపు మెరిసింది.నీటి తుంపర్లు మొదలై పెద్దవర్షం కురిసింది. అక్కడ విరాటుని రాజ్యంలో యజ్ఞం చేయటానికి ఏర్పాట్లన్నీ పూర్తయ్యాయి.

కలశాన్ని స్థాపించారు. పండితులు, దేవతలను ఆహ్వానించబోతున్న సమయంలో వర్షం మొదలవ్వటంలో అందరూ ఆశ్చర్యపోయారు. వారు ఇంద్రుణ్ణి ప్రార్థించారు. అప్పుడు ఇంద్రుడు ప్రత్యక్షమయ్యాడు. వారంతా ప్రశ్నించటం మొదలు పెట్టారు.

దేవేంద్రా! ఈ అసాధ్యానికి కారణం ఏమిటి?

ఇంకా మంత్రాలు అవి ఏమీ చదవనే లేదు. ఆహుతిలు ఇవ్వలేదు. యజ్ఞం సమాప్తంకాలేదు. అయినా మీ కారుణ్య వర్షం ఎలా కురిసింది?

దానికి ఇంద్రుడు చిరునవ్వుతో - యజ్ఞం సమాప్తమైంది. ఇంకా మీరు ఏమి యజ్ఞాన్ని చేయతలిచారు? ఇంద్రుడు ఇలా పలుకుతూనే అందరిలో కలకలం మొదలైంది. వారంతా ఏక కంఠంతో ఈ యజ్ఞాన్ని ఎవరు పూర్తి చేసారు?

వారందరూ ఆశ్చర్యపడటం చూసి, ఇంద్రుడు మహాత్ముడు శార్గ్ధర్‌ని కథను విన్పించాడు.

**"పరమార్థాన్ని మించిన యజ్ఞం లేదు. ఇటువంటి యజ్ఞం ఎక్కడ జరిగినా, అక్కడ అంతా సుభిక్షంగా ఉంటుంది"** అన్నాడు.

**ధర్మం కలుపుతుంది - విడదీయదు**

**దృష్టి ఎటువంటిదో - సృష్టి అటువంటిది**

**నరునిసేవా - నారాయణ పూజ**

**బ్రహ్మప్రాప్తి - భ్రమల సమాప్తి**

*- నిరంకారీ బాబాజీ*

# బాబాజీ దక్షిణ భారత యాత్ర

*- బిక్షపతి, హైద్రాబాద్*



ముంబాయిలో మహారాష్ట్ర సమాగం తరువాత పూర్వపు గురుదేవులు దక్షిణ భారత క్షేత్ర జ్ఞాన ప్రచార యాత్రను ప్రారంభించారు. ఇందులో భాగంగా కర్ణాటకలోని బల్కారి సమీపంలో జిందాల్ మైదానంలో **ఫిబ్రవరి2వ** తేదీన సత్సంగం ఏర్పాటు చేయడమైనది. తరువాత **ఫిబ్రవరి 6వ** తేదీని బెంగుళూరులో నిరంకారీ సత్సంగ్ భవన్ యందు సత్సంగ కార్యక్రమం ఏర్పాటైంది.

**ఫిబ్రవరి 7న** నెల్లూరు తమిళనాడులో ఆ తరువాత **ఫిబ్రవరి 8న** చెన్నై నగరంలో ఈ సత్య కార్యక్రమాలు జరిగాయి. మరుసటి రోజు ఫిబ్రవరి **9వ తేదీన** మధ్యాహ్నం తరువాత ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని గుంటూరు జిల్లాలో ప్రవేశించారు. ఇక్కడ కేవలం విశ్రాంతి తీసుకొని **ఫిబ్రవరి 10వ** తేదీ నల్గొండ జిల్లా సూర్యాపేటకు బయలుదేరారు.

**సూర్యాపేట 10, ఫిబ్రవరి :** పూజ్య బాబాజీగారు సూర్యాపేటకు చాలా సంవత్సరాల తర్వాత రావటం జరిగింది. సమాగస్థలమైన బాలాజీ గార్డెన్‌కు బయలు దేరే సమయంలో ప్రాంతీయ సంప్రదాయ పద్ధతిలో మాతాజీ బాబాజీగార్లకు స్వాగతం పలికారు. వీరికి ముందు బాలబాలికలు విశేష గణవేశంలో నడుస్తూ శోభాయాత్రగా వేదిక వద్దకు పూజ్య మాతాజీ బాబాజీ గార్లను తీసుకెళ్ళారు. తరువాత జోనల్ ఇన్చార్జ్ మోహినీ అహూజాగారు, సూర్యాపేట ముఖి శ్రీమతి సరళారెడ్డిగారు పూలమాలలు వేసి స్వాగతం పలికారు.

సత్సంగమునకు విచ్చేసిన భక్తులను ఉద్దేశించి పూజ్య బాబాజీ గారు మాట్లాడుతూ... "మానవుడు కాలం అనూకూలించినప్పుడే భగవంతుని ప్రాప్తిని పొంది తన ఈ జన్మను పావనం చేసుకోవాలి. భగవంతుని పొందడమే మానవ జన్మ యొక్క ముఖ్యమైన లక్ష్యము. భౌతిక సంపదలను కూడా పొంది అనుభవించాలి. కాని ముఖ్యమైన లక్ష్యం మాత్రం భగవత్ప్రాప్తియే. ఇది మరవొద్దు. జీవితానికి గుర్తింపు ఈశ్వరప్రాప్తి వలననే లభిస్తుంది. మానవజన్మ ఒక సువర్ణవకాశం. ఇది మళ్ళీ మళ్ళీ లభించేది కాదు. 'ఉత్తిష్టః' లేవండి! మేల్కొండి! పొందండి! దేనిని అందుకోవాలో దానిని అందుకోండి" అని వివేకా నందుల వారు కూడా అన్నారు. ఈ ప్రాంతంలో అవతరించిన మహాత్ములు అనేకులు పోతన, వేమన, బ్రహ్మన్న లాంటివారు కూడా ఈ విషయాన్నే వారి వారి కాలంలో మానవులకు బోధించి నారు. కావున మానవుడు నేడు అజ్ఞాన నిద్రలోంచి మేల్కొనాలి. తనకు అడ్డుగా నిలిచిన గోడలను (అవరోధాలను) కూల్చుకోవాలి. వంతెనలను నిర్మించుకోవాలి.

అడ్డుగోడలు అవరోధాలను కలిగిస్తాయి. వంతెనలు తీరాలను చేరటానికి ఉపకరిస్తాయి. కాబట్టి మానవులు కలిసిమెలిసి జీవించాలి. అప్పుడే ఈ జగం ఒక అందమైన లోకంగా మారుతుంది.

ఇందుకోసం భక్తిమార్గమొక్కటే అవకాశం. భక్తిని గురించి శ్రీకృష్ణ పరమాత్మ అర్జునునికి ఈ విషయం చెప్పినప్పుడు, అర్జునుడు ఈ విషయాన్ని పొందినప్పుడు కృష్ణునిపట్ల అర్జునుడు సమర్పిత మైనవాడు. కావున భగవంతుని తెలుసుకున్న తరువాతనే భక్తి సంభవమౌతుంది. లౌకిక రీత్యా కూడా మనకు ఒక వస్తువు గురించి తెలియక పోయినచో మనం ఆ వస్తువును గుర్తించలేము. ఆ వస్తువు గురించిగాని, ఆ విషయం గురించిగాని తెలియనప్పుడు వాటి గురించి మాట్లాడలేము. కాబట్టి తెలియనిది ఏదైనా కూడా మనకు దూరమే. ఆత్మానుభూతి ద్వారానే ముక్తి లభిస్తుంది. ఆత్మోద్ధరణ జరుగుతుంది" అని అన్నారు.

సత్సంగం తరువాత వెంటనే బాబాజీగారు రాష్ట్ర రాజధాని హైద్రాబాద్‌కు బయలుదేరారు. అర్ధరాత్రి సమయమైంది. జూబ్లిహిల్స్‌లో భక్తులు బాబాజీగారికి స్వాగతం పలికారు.

**హైద్రాబాద్ ఫిబ్రవరి 12:** రాష్ట్రరాజధానియైన హైద్రాబాద్‌లో ఎన్.టి.ఆర్. స్టేడియంలో సత్సంగం ఏర్పాటు చేయబడింది. ఈ స్టేడియం యొక్క ముఖ ద్వారమును చార్మినార్ రూపంలోచాలా చక్కగా అందంగా ఏర్పాటు చేశారు. పూజ్య బాబాజీ పూజ్య మాతాజీ, రాజమాతాజీ గార్లను శోభాయాత్రరూపంలో సభాస్థలికి తీసుకొని వెళ్లడం జరిగింది. ఈ సందర్భంలో సాంప్రదాయ రీతిలో భక్తులైన మహిళలు, పురుషులు ప్రదర్శనగా స్వాగతం పలికారు. త్రిమూర్తులు వేదికను చేరగానే ఆంధ్రప్రదేశ్ జోనల్ ఇన్చార్జ్ శ్రీమతి మోహినీ అహూజాగారు బాబాజీగారిని, మండలి ఉపాధ్యక్షులు శ్రీ దేవరాజ్ బజాజ్‌గారు రాజ్ మాతాజీగారిని, శ్రీగోరేలాల్ ధీర్‌గారు పూజ్య మాతాజీగారిని పూలమాలలతో సత్కరించి స్వాగతం పలికారు.

ఈ సమావేశమునకు విభిన్న సామాజిక సంస్థల ప్రతినిధులు హాజరైనారు. వారిలో ఇంటర్‌ఫేత్ ఫోరం నుండి శ్రీ కస్తూర్ చంద్ (సంస్థాపక అధ్యక్షులు, శ్రీ త్రిభువన పార్శ్వధామం, మేడ్చల్) గారు, శ్రీ సురేంద్ర లూనియా (అధ్యక్షులు, శ్రీ శ్వేతాంబర జైన్ మందిర్, కల్పక్)గారు, శ్రీ సర్దార్ నానక్ సింగ్ గారు (డైరెక్టర్, ఇంటర్‌నేషనల్ సిక్ సెంటర్ ఫర్ ఇంటర్‌ఫేత్ రిలేషన్, హైద్రాబాద్) శ్రీ సంత్ ఈశర్ సింగ్, శ్రీవిఠల్ రావు గార్లు (అధ్యక్షులు, స్టేట్ కౌన్సిల్ ఆఫ్ ఆర్యసమాజ్ ప్రతినిధి సభా, ఆంధ్రప్రదేశ్) శ్రీ సయ్యద్ శాహాఫజలుల్లా ఖాద్రి దర్గా సయ్యద్ జాహ ఖాద్రిగారు, డాక్టర్ మజహల్ హుస్సేన్ (ఎక్జిక్యూటివ్ డైరెక్టర్ ఫేత్ ఆఫ్ పీస్ అండ్ హార్మని) గారు మరియు బ్రహ్మకుమారీలు కూడా పూజ్య బాబాజీగారికి స్వాగతం పలికారు.

శ్రీ ఈశ్వర్ సింగ్‌గారు మాట్లాడుతూ సంత్ నిరంకారీ మండలి ముఖ్యోద్దేశమైన విశ్వబంధుత్వం మరియు ఈ దిశగా మానవులను జాగృతపరచు చున్న మండలి యొక్క కృషిని కొనియాడారు. మిషన్ మనిషిని మనిషితో కలుపుతుంది. యుగయుగాల నుండి మహాత్ములు కూడా ఈ ప్రయత్నమే చేశారని అన్నారు. సూఫీ ఖాద్రీగారు కూడా మాట్లాడుతూ "మానవుడు మానవ జన్మనెత్తి జగదీశ్వరున్ని తెలుసుకోవటం లేదు. అందుకే అవతార పురుషులు మానవున్ని జాగృత పరచవలసిన అవసరం ఉంది. నిరంకారీ బాబాజీ గారు మానవులను సత్యంతో ఏకం చేస్తూ మానవులకు సరైన మార్గం చూపుతున్నారని" అన్నారు. మానవులు నేడు మాన వత్వపు మార్గం నుండి పక్కకు జరిగి బ్రతుకుచున్నారు. నగర వాసుల తరపున వీరు బాబాజీకి

స్వాగతం పలికారు. మీయొక్క ఈ మిషన్ ప్రపంచమంతా వ్యాప్తి చెంది అందరికీ ఈ మార్గం చూపాలని భగవంతునితో మా ప్రార్థన" అని అన్నారు.

రాష్ట్రం మరియు ఇతర ప్రాంతాల నుండి సమాగమునకు విచ్చేసిన భక్తులను సంబోధిస్తూ పూజ్య బాబాజీగారు ఇలా అన్నారు. "మానవత్వమే నిజమైన ధర్మం. మానవుని జీవితంలో మానవత్వం నిండితే ఆ జీవితమే ధన్యం. మానవత్వపు మార్గంపై నడవడమే ధర్మం యొక్క నిజమైన అర్థం. అవతార పురుషులు అన్ని యుగాలలో ఈ ధర్మమునే స్థాపించారు. మహాత్ములు, సాధులు అనేకులు మానవత్వపు మార్గంపై నడవమని మానవునికి ప్రేరణనిచ్చారు. మానవత్వపు ధర్మమును మానవుడు అవలంబిస్తే భేదభావాలు సమసిపోతాయి. మానవత్వమును విడచి చరించు కారణంగానే మానవుడు రాక్షసునిగా మారుచున్నాడు. ప్రేమ, శాంతి మార్గాలను నడుచువారు దేవతలుగా కీర్తింపబడతారు. ఈర్ష్యావైరం కారణం చేతనే ఈ భువి నరకంగా మారుతుంది. అలాకాక ప్రేమతో స్వర్గంగా మారుతుంది. ప్రేమ, సహోదరత్వం కేవలం నినాదాలు మాత్రమే కావు. కాకూడదు. మాటలకు కర్మతోడైనప్పుడే ఫలితాలు అందుతాయి. సాధు ప్రవృత్తి గలవారే సద్వచనములను పాటించ గలుగుతారు. ఇతరులకు ప్రేరణను ఇస్తారు. సద్వవచనములను పాటించినపుడే వాతావరణం మంచిగా మారగల్గుతుంది.

మానవత్వమును దృఢం చేసే భారం మానవుని పైననే ఉంది. ఈ మానవత్వమును విచ్ఛిన్నం చేస్తే నేరం ఎవరిది? ఇలా విచ్ఛిన్నం కావడానికి ఎవరి వ్యవహారం కారణం? ఎవరి కర్మ కారణం? వీటన్నిటికి మానవుడే కారణం. మానవుడే బాధ్యుడు. మానవుడు తన స్థాయిని పెంచుకోవాలి. నిరంతరం మానవుడు ఈ ప్రయత్నం చేయాలి. సహజంగా ఉండాలి. సద్గుణాలను అవలంబించాలి. మానవత్వమును దృఢపరచాలి. వైరభావాలను విడవాలి. ప్రేమను పెంపొందించుకోవాలి. అమెరికా దార్శనికుడైన మార్టిన్ లూథర్ కూడా ఒకసారి "మహాత్మాగాంధీ మాటలతో ప్రభావితుడై ఇలా అన్నాడు-" నన్ను ఎవరైనా ద్వేషించే విధంగా చేసినా నా ఆత్మను నేను సంకీర్ణ భావరహితంగా మార్చుకుంటాను." నేను వర్ణ, జాతి భేదం చేయను. నన్ను ఎవరైనా ఈ విషయంలో వివశుణ్ణి చేసినా అణువంతైనా చలించను." వాస్తవంగా మనసును దృఢపరుచుకుంటే ఎవరు కూడా పగపూనరు.

సత్సంగంలో తెలుగుభాషా మహాత్ములు వారి వారి భావాలను వ్యక్తపరిచినారు. ఆంధ్రప్రదేశ్ జోనల్ ఇన్‌చార్జ్ మోహినీ అహూజాగారు బాబాజీగారి ఆంధ్రప్రదేశ్ యాత్రకు కృతజ్ఞతలు తెలిపారు.

కరీంనగర్ ఫిబ్రవరి 15 : మధ్యాహ్నం కరీంనగర్‌కు బయలుదేరి బాబాజీగారు మధ్యలో సిద్ధిపేటలో కొద్దిసేపు ఆగి అక్కడ భక్తులకు ఆశీర్వాదం ప్రసాదించి సాయంత్రానికి కరీంనగర్ చేరుకున్నారు. ఇక్కడ సాయంత్రం 6 గంIIల నుండి సత్సంగం ప్రారంభమైంది. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. బాబాజీగారు మొదటిసారి ఈ పట్టణానికి వచ్చారు. భక్తులను ఉద్దేశించి పూజ్య బాబాజీగారు మాట్లాడుతూ ప్రతి మనిషి భగవంతుణ్ణి తెలుసుకొని ఈ జన్మను ధన్యం చేసుకోవాలి. భగవత్ప్రాప్తి వలన మానవునిలోని భేదభావాలు తొలగి విసాలత్వం వస్తుందని అన్నారు. మానవునికి ప్రేమ కావాలి. నమ్రత కావాలి. ఇదే విషయాలను ఆది నుండి సాధు మహాత్ములు మానవునికి బోధిస్తున్నారని, మహాపురుషులు ఇదే బోధన ఇక ముందు కూడా బోధిస్తారని, మానవులు మహాత్ముల మార్గాలను అనుసరించాలని, ఇదియే సరైన మార్గమని, సుఖవంతమైన పథమని అన్నారు.

Registered with Registerer, Newspaper for India
RNI No. AP TEL/459/1999

MARCH 2012
Hyd. Postel Regd. No. L11/RNP/HD 951/2012-14

Registered with Registerer, Newspaper for India
RNI No. AP TEL/459/1999

MARCH 2012
Hyd. Postel Regd. No. L11/RNP/HD 951/2012-14

# LOTUS

## LOT of US

Lot of Beauty

Lot of Faith

Lot of Unity

Lot of Grace



We can only make a difference if we forget our differences.
Nirankar, bless all with a lot of love,
compassion and unity in the new year ahead.

*- Nirankari Baba*

Posted at Hyderabad. Prescribed dates 7th & 8th